వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 26, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకునే బాధ్యత నాదే



16లో.. మంత్రి దయాకర్‌రావు

# నింగినంటిన కందిపప్పు ధర



### ధరల నియంత్రణలో పాలకులు విఫలం
### తక్కువ విస్తీర్ణంలో కంది సాగు
### పెరిగిన డిమాండ్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: ఒకవైపు కూరగాయల ధరలు, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుంది. రెండుమూడు నెలలకోసారి ధరలు పెరగడంతో ప్రజలకు పాలుపోని పరిస్థితి నెలకొంది. పప్పుదినుసుల ధరలు ఆకస్మాత్తుగా కొండెక్కడంతో జనం పప్పు ధాన్యాలకు దూరమవుతున్నారు. పప్పుధరలు గత కొంత కాలంగా పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. నేటి సమాజంలో సామాన్యుల జీవనం ఇబ్బందిగా మారిన తరుణంలో ధరల పెరుగుదలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెరుగుతున్న ధరలను నియంత్రించాలని ఒకవైపు వామపక్ష నాయకులు మరోవైపు ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టినప్పటికీ పలితం లేకుండా పోయింది. పెంచిన పెట్రోల్, డీజీవ్ , గ్యాస్ ధరలను నామమాత్రంగా తగ్గించి చేతులు దులుపుకున్నారు.

వివరాలు 2వ పేజీలో

## గిరిజన విద్యకు ప్రభుత్వం పెద్దపీట

రూ.250 కోట్లతో 50 గురుకుల భవన సముదాయాలు

రూ.140 కోట్లతో యూనివర్సిటీ భవనాలు

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్



16లో..

గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త
గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఈ తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన విద్యకు పెద్దపీట వేసిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గూడూరులో రూ.43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవనసముదాయానికి ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి మంత్రి సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతంలో 91 గిరిజన గురుకులాలు ఉండగా కేవలం తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన గురుకులాల సంఖ్యను 188కి పెంచిందన్నారు. ఇందులో 23 ఏకలవ్య గురుకుల పాఠశాలలున్నాయన్నారు.

## ఉపరితల గనుల్లో ఉత్పత్తి శాతంను పెంచాలి

కోల్‌బెల్ట్, ప్రభాతవార్త
భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గనుల్లో ఉత్పత్తి శాతంను పెంచాలని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికే శ్రీనివాస్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 02, 03 ఉపరితల గనులను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు. ఉపరితల గనుల వ్యూ పాయింట్ వద్ద నుండి గనులను పరిశీలన చేసిన అనంతరం ప్లాన్‌లను చూశారు. ఉపరితల గనుల్లో జరుగుతున్న పనివిధానం, యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.



16లో..

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి
ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.



16లో..

## పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



16లో...

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నూతన ఓటర్ల నమోదు అంశంపై పట్టిష్ట కార్యాచరణ అమలు

ఎన్నికల అధికారులతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

# నింగినంటిన కందిపప్పు ధర

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం కందిపప్పుతో పాటు వేరుశనగ, శనగ పప్పు, ఎర్రపప్పు, మినపప్పు ధరలు పెరిగాయి. కందిపప్పు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. గత జూన్‌జులై మాసాల్లో రూ.150 నుంచి 160 వున్న కెజి కంది పప్పు ధర ప్రస్తుతం రూ.180 నుండి 200కు పెరిగింది. పలుచోట్ల కెజి కందిపప్పు రూ.180 ధర పలుకుతుండగా మరికొన్ని చోట్ల రూ.200 వరకు అమ్ముతున్నారు. దీంతో ప్రజలు పప్పు ధాన్యాలు కొనుగోలు చేసుకొని తినే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన పంచదార, పామాయిల్, అల్లం, శనగపిండి, చింతపండు తదితర నిత్యావసర వస్తువుల ధరలు మండుతున్న నేపథ్యంలో పప్పుల ధరలు కూడా పెరగడంతో కొనుగోలు చేసేందుకు జనం ఆందోళన చెందుతున్నారు. పప్పు దినుసుల సాగు విస్తీర్ణం తగ్గడమే ఇందుకు కారణమంటున్నారు. సాగు విస్తీర్ణం తగ్గడంతో దిగుబడి తగ్గింది. డిమాండ్ పెరగడంతో ధరలు నింగినంటాయి. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో తక్కువ ఎకరాల్లో పప్పు దినుసలను సాగు చేసినట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలోనే కందిపప్పు ధర కూడా పెరగడంతో జనానికి పాలుపోని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. నిత్యం ప్రజాసమస్యల పక్షాన నిలబడి పోరాడుతున్న వామపక్షాల నాయకులు సైతం పెంచిన పప్పుదినుసుల ధరలను తగ్గించాలంటున్నారు. రోజురోజుకు సామాన్య ప్రజలపై భారం పడితే జీవనం సాగేదేలా అని అంటున్నారు. రోజువారి కూలీకి వెళ్లి పదోపరకో సంపాదించుకునే పేదలకు పెంచిన ధరలు ఏ మాత్రం అందుబాటులో లేకపోవడంతో పస్తులు ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే రూ.30 కి పైగా కెజి కందిపప్పుధర పెరగడంతో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రిటైల్ మార్కెట్‌లో మరింత ధర తెచ్చి అమ్ముతున్నారు. దీంతో పాటు పెసరపప్పు కెజి 100 ఉండగా రూ.120 కి పెంచారు. అదే విధంగా మినపప్పు, శనగపప్పు, ఎర్రపప్పు ధరలను కూడా రూ.20 నుంచి 30 వరకు పెంచడంతో భారం పడుతుంది.

నీటి వనరులు లేకపోవడంతో ప్రతి ఏటా పప్పు దినుసుల పంటల సాగు తగ్గుతుంది. ప్రతికూల పరిస్థితులే ఇందుకు కారణమంటున్నారు. సమాజంలో రోజురోజుకు శాఖాహారుల సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో పప్పుధాన్యాల ధరలు పెరగడం వారిని తీవ్ర అసంతృప్తికి గురిచేస్తుంది. ఇదిలా ఉండగా సన్న బియ్యం ధరలు కూడా రెక్కలొచ్చాయి. గత సంవత్సరం క్వింటా రూ.5000 ధర పలుకగా ప్రస్తుతం 6000 కు చేరడంతో కొరత ఏర్పడుతుంది.

సన్నబియ్యం సాగు విస్తీర్ణం తగ్గిన ఫలితంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో కెజి సన్నబియ్యం రూ.50 నుంచి 60 ధర పలుకుతుంది. అయినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ప్రజలు కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో సన్నబియ్యం సైతం రిటైల్ మార్కెట్‌లో దొరకడం లేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు గత కొంతకాలంగా వసతి గృహాలకు రెసిడెన్షియల్ హాస్టళ్ళకు కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగింది. సన్న బియ్యం సాగు విస్తీర్ణం తగ్గి డిమాండ్ పెరగడంతో కొరత ఏర్పడింది. భవిష్యత్‌లో పప్పు దినుసుల ధరలతో పాటు సన్నబియ్యం ధరలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. ఈ ఏడాది వాతవావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన వర్షాలు కురవక వరిపైర్లు దెబ్బతింటున్నాయి. ఈ క్రమంలో పంట దిగుబడి తగ్గనుంది. సన్నబియ్యం కొరత కూడా ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. పాలకులు స్పందించి పెరిగిన ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## అమృత్ స్మృతివనం కోసం మట్టి సేకరణ



నడికూడ,ప్రభాతవార్త:

'మేరి మిట్టి మేర దేశ్' కార్యక్రమంలో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగ వీరుల కోసం ప్రధాని నరేంద్రమోడీ దేశ రాజదాని డిల్లీలో పవిత్ర అమృత స్మృతివనం నిర్మించనున్న నేపద్యంలో పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండలంలోని రామక్రిష్టాపూర్, దర్మారం, సర్వాపూర్, కౌకొండ, నడికూడ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆద్వర్యంలో కార్యక్రమం చేపట్టి అమృత్ కలశానికి పూజ మరియు పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేసి,స్వాతంత్ర్య సమరయోదులు మరియు సైనికుల ఇంటి నుండి మనం దేశం యొక్క మట్టిని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి, బీజేపి నాయకులు మేకల రాజవీరు. గోనెల కోటి, ప్రవీణ్‌కుమార్, కొక్కిస రవి, చిరంజీవి,మొగి లక్ష్మయ్య, కృష్ణారెడ్డి, బండి రాజేందర్ పాల్గొన్నారు.

## ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

**బహుమతులు అందజేస్తున్న సత్యం బిక్షపతి రవి**

**చంద్రయాన్ 3 ముగ్గుకు ప్రథమ బహుమతి**

వరంగల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పోపా సంయుక్త కార్యదర్శి బత్తుల సత్యం అన్నారు. నవరాత్రులు సందర్భంగా 34 డివిజన్ శివనగర్ లోని వరసిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో బిల్లా బిక్షపతి, అంకం రవి, వనపర్తి రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కన్నుల పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు 25 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి బిళ్ళ కవిత వేసిన చంద్రయాన్ 3 ముగ్గుకు న్యాయ నిర్ణీతలు ప్రథమ బహుమతి, ముగ్గురూపంలో వినాయకుని వివిధ రంగుల్లో ముగ్గులు వేసిన చెవ్వ పద్మకు ద్వితీయ బహుమతిని అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మిగతా 23 మందికి వరసిద్ధి వినాయక అసోసియేషన్ వారు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణయితలుగా బత్తులు సత్యం, బిళ్ళ బిక్షపతి అంకం రవి వ్యవహరించగా కార్యక్రమంలో, పూజారి కుసుమ రామకృష్ణ, వనపర్తి రవి శశిధర్ లతోపాటు కుంట్ల లత కుసుమ శ్రీదేవి తోకల శిరీష, మల్యాల సుగుణబానోతు పద్మ వనపర్తి అనిత బేబీ ముగ్గుల పోటీల్లో పాల్గొనగా కార్యక్రమంలో అంకం శ్రీనివాస్, మయూరి క్లాస్ యజమాని శ్రీనివాస్ వనపర్తి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు లోబడి దరఖాస్తులు పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటరు దరఖాస్తులను ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారలతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసినిలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరుజాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులు, జిల్లా ఎన్నికల ప్రణాళిక రూపకల్పన, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ రెండవ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, వీటిపై ఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిమిత్తం డిస్ట్రీబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్‌కేంద్రాలను రిటర్నింగ్ అధికారులు ఒకసారి పరిశీలించి ధ్రువీకరించుకోవాలని, డిస్ట్రీబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుపై తుదిప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యువత, దివ్యాంగులు మహిళలకోసం ప్రత్యేక మోడల్‌పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జూలై 15నుంచి ఓటరు నమోదు దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని, రెండవ విడత ఓటరు జాబితా సవరణలో భాగంగా దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, సీపీవో ఇస్మాయిల్, సివిభాగం సూపరింటెండెంట్స్ ఏతేశాంఅలీ, శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసినిలతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ఆర్జీలను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. సోమవారం దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెంకు చెందిన మహ్మద్ మసూద్ అలీ, తన భూమిలో చెక్‌డ్యాంలు నిర్మించాలని తనకు నష్టపరిహారం, ఉద్యోగం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. కొడకండ్ల మండలం రామారం గ్రామానికిచెందిన గుగులోతు మోహిత్‌సింగ్ తన భూమి రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని పట్టేదారు పాసుబుక్‌లో నమోదు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన కారే శ్యామల తమభూమి కొటేషన్ నాలా కన్వర్షన్‌గా ఆన్‌లైన్‌లో చూపిస్తుందని తాము ఎలాంటి దరఖాస్తు చేయలేదని వ్యవసాయ భూమిగా నమోదు చేయాలని కోరారు. పాలకుర్తి మండలం గ్రామానికి చెందిన కె.నిరంజన్‌రెడ్డి తన భూమిని ధరణిలో నమోదు చేసి పాస్‌బుక్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇలా తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలలో నుంచి కలిసి 86దరఖాస్తులు వచ్చాయని, వెంటనే పరిష్కరించేందుకు తగు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, డీఈవో వినోద్‌కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఎస్‌వో రోజారాణి, ఎన్‌పీడీసీఎల్ ఎస్సీ ఈ వేణుమాధవ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మన్సూరి, జిల్లాలోని అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. సోమవారం వినాయక నిమజ్జన ఏర్పాట్లు, నిర్వాహకులు పాటించాల్సిన నియమనిబంధనల గురించి ప్రకటనలో ఎస్పీ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. మంచి కండిషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే గణేష్ శోభాయాత్రకు వినియోగించాలని సూచించారు. ప్రధానంగా వినాయక ప్రతిమలను ఊరేగించే వాహన డ్రైవర్‌లు జాగ్రత్తగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడుపరాదని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విగ్రహాలు తీసుకొని నీటిలోతు వరకు ఎవరూ వెళ్లకూడదని, అందులోనూ ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో నీళ్లలో దిగకూడదని ఎస్పీ కరుణాకర్ సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఏదైనా సంఘటన జరిగితే నిర్వాహకులు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు, పుకార్లను నమ్మరాదని, ఏమైనా సమస్యలు ఉంటే ధగ్గర్లోని పోలీస్‌స్టేషన్ గాని, డయల్-100కు గాని సమాచారం అందించాలని ఎస్పీ కరుణాకర్ కోరారు. ప్రశాంత వినాయక గణేష్ నిమజ్జనమే జిల్లా పోలీసు శాఖ అభిమతమని, శాంతియుత, ప్రశాంత వినాయక నిమజ్జనోత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

# నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-దొంతి మాధవరెడ్డి**

**-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దొంతి**

**నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో సాయిబాబా దేవాలయం వద్ద గల వినాయక మండపలం వద్ద 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోయ కల్పన శ్రీనివాస్



దంపతులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో ప్రజలు సంతోషంగా లేరని రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుభీక్షంగా ఉంటారని, ఆరు గ్యారంటి పథకాల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కపల్లి రవీంద్రరావు, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అఖిల్, పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, కంచు రవి, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు ఉత్తంకుమార్, యూత్ నాయకులు సాయి పటేల్, జిజుల కార్తీక్, గణపతి ఉత్సవాల నిర్వాహకులు సంఘీపు రమేష్, కుచన లింగయ్య, చంద్రమౌళి, బాబా, పాల్గొన్నారు.

# రుణాల పంపిణీకి కట్టుబడి ఉన్నాం..

**-సొసైటీ వార్షిక సభలో చైర్మన్ ముద్దసాని**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

రైతులకు త్వరలో పంట రుణాల పంపిణీకి తాము కట్టుబడి ఉన్నామని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో 66వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా సొసైటీ మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత సొసైటీ డైరెక్టర్ గూళ్ళ కవిత భర్త, న్యాయవాది గూళ్ళ అశోక్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సొసైటీ సీఈఓ చిట్టె రవి, సొసైటీ వార్షిక మహాసభ వివేదికను చదివి వినిపించారు. తదనంతరం సొసైటీ అభివృద్ధిపై సభ్యులతో చర్చించారు. దీంతో సభ్యులు గత సమావేశాల్లో జరిగిన తీర్మానాలను వెంటనే ఆమోదించాలని, ప్రభుత్వం నుండి రుణమాఫీ కింద వచ్చిన రుణాలను రైతులకు వెంటనే పంపిణీ చేయాలని సొసైటీ సభ్యులు ఈగ సత్యనారాయణ, మంచాల సదయ్య, పత్తి అనంతరెడ్డి, గరికపాటి హనుమంతరావు తదితరులు కోరారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ నోడల్ ఆఫీసర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరు నాయక్, కేసీటిసి లెక్చరర్ రాజయ్య, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ నాయక్, జడ్పీటిసి బానోతు పత్తి నాయక్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సబ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, ఖాదర్‌పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, పుల్లయ్య, బోడు తండా గ్రామ సర్పంచ్ బోడ సమ్మునాయక్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే గీత కార్మికుల హక్కులు సాధ్యం

**-మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్**

**ఖానాపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు ఉద్యమించినప్పుడే తమ హక్కులు సాధ్యమౌతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో మోకుదెబ్బ మండల కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల జనాభా గల గౌడ కులస్తులకు కుల దామాషా ప్రకారం చట్ట సభలలో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదన్నారు. తెలంగాణా శాసన సభలో ఒక శాతం ఉన్న వెలమలకు 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, అదే 12 శాతం ఉన్న గౌడ కులానికి చెందిన వారు నాలుగురే శాసనసభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. శాసన మండలి ఒక్క ఎమ్మెల్సీ కూడా గౌడ సామాజిక వర్గ సభ్యుడు శోచనీయమైన ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు గౌడ ఆత్మీయ సభలో మంత్రి కే. తారక రామారావు గౌడ కులస్తులకు సేఫ్టీ మోకులు, ద్విచక్ర వాహనాలు ఇస్తానని చేసిన వాగ్ధానం నేటికి నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. గీత కార్మికులుకు రైతు బంధు మాదిరిగా గీత బంధు ఇవ్వాలని, దళిత బంధు వలె 10 లక్షలు మంజూరు చేయాలని, మెడికల్ బోర్డు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోకుదెబ్బ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో అక్టోబర్ 3న నిర్వహించే రాష్ట్ర మహా సభలకు అధిక సంఖ్యలో



గీత కార్మికులు హాజరై గౌడుల సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు గోడిశాల సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, మారగాని లింగన్న గౌడ్, ఖానాపురం గౌడ సంఘం అధ్యక్షులు గంగపురం రమేష్ గౌడ్, నెరేళ్ల విష్ణు గౌడ్, సంఘం క్యాషియర్ బోడిగే మనోహర్ గౌడ్, మక్కపెద్ద వెంకన్న గౌడ్, బోమ్మగాని నవీన్ గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్, రంగు కుమారస్వామి గౌడ్, గుండ్లపెల్లి సదానందం గౌడ్, గంగపురం అనిల్ గౌడ్, గుండ్లపెల్లి విజయ్ గౌడ్, మక్కా రాములు గౌడ్, కొయ్యేడి మల్లేశం గౌడ్, మంజూల సంజీవ గౌడ్, మల్లం రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# జయముఖిలో అంతర్జాతీయ పార్మసిస్ట్ డే వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

స్థానిక ముగ్ధుంపురంలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ ఫార్మసీ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు నర్సంపేట అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ ఫార్మసీ హెడ్ పసునూరి సుధాకర్ నర్సంపేట ఎస్సై శీలం రవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వాసుదేవా మూర్తి మాట్లాడుతూ సమాజంలో వైద్యులు తర్వాత ఫార్మసిస్టులకే ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిప్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అశ్విన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎంగా జయ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు రాలుగా టి జయ బాధ్యతలు స్వీకరించారు. బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం హైస్కూల్లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వరిస్తున్న జయకు పదోన్నతులలో భాగంగా హెచ్ఎంగా ఉప్పరపల్లి పాఠశాలకు పోస్టింగ్ ఇస్తూ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గొడుగు శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యా యులు పర్వత రమణారావు, ఉపాధ్యాయులు కె. సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, వి. మమత, ఆకుల ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఆమంచ రవికుమార్, జి. సుందర్, కె. మాధవి, టి. మురళీ, ఓ. కృష్ణ, కె. మోహన్ రావు, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారుఉప్పరపల్లి ఉన్నత పాఠశాలను వరంగల్ జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దుటకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే పెద్దిని కలిసిన యాదవ సంఘం నాయకులు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల యాదవ సంఘం సభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే పెద్దిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారామ్, గ్రామ సంఘం నల్లబెల్లి అధ్యక్షుడు భూస సదయ్య, గోర్ల మేకల కాపరుల సంఘం జిల్లా కార్యదర్శి మైల రాజు, బూస నరసయ్య, దేవేందర్, రవి, పోగుల భిక్షపతి, మహేందర్, వేల్పుల రవి, బోయిన ఓదెలు, వివిధ గ్రామాల యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పరిశోధన కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన

**-వైస్ ఛాన్సర్ బి నీరజ**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలంలోని కన్నరావుపేట గ్రామంలో త్వరలో ఉద్యానవన పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన చేయనున్నట్లు కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ బి నీరజ ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం కన్నరావుపేట గ్రామంలోని సర్వే నెంబర్ 58లో ఏర్పాటు చేయబోయే పరిశోధన కేంద్రానికి సంబంధించిన భూమిని ఈ బృందం పరిశీలించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని వైస్ ఛాన్సర్ నీరజా ప్రభాకర్, రిజిస్టర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఏ భగవాన్‌తో పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం ఇక పచ్చని పంటతోటని జీవో నెంబర్ 31నీ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే అని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితోనే ఈ మహోత్తర కార్యక్రమం సాధ్యమైందని వారు పేర్కొన్నారు.

## 11వ వార్డులో స్వచ్ఛ ప్రతిజ్ఞ

**నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల న్నారు. మలమూత్ర విసర్జన కోసం మరుగుదొడ్లను ఉపయోగిం చాలన్నారు. స్వచ్ఛ తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రవీందర్, జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, ఆర్పిలు అనురాధ, చైతన్యలు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల తనిఖీలు

**నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసులు పట్టణంలో సోమవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వరంగల్ రోడ్డు కూడలిలో కార్లతో పాటు టూ వీల్లర్లను శోద చేశారు. ఓ వ్యక్తి టూవీలర్ బాక్స్‌లో రూపాయలు 5 లక్షలు లభ్యం కాగా వాటికి సంబంధించిన వివరాలను పరిశీలించి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుమల్ రావు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలు నగదును అధిక మొత్తంలో తీసుకోకూడదని ఒకవేళ అధిక మొత్తంలో నగదు లభ్యం అయితే తగిన ఆధారాలు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రవికుమార్, కిషన్, హతీరామ్ నాయక్, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**-కాటారంలో ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె**

కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కాటారంలో ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టి నినాదించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18వేలకు పెంచి, ఫిక్స్‌డ్ వేతనాన్ని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హెల్త్ కార్డును ఇస్తూ, ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు.



రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ రూ.5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలన్నారు. ఏఎంఎం, జిఎన్‌ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. పనిభారం తగ్గించి జాబ్ ఛార్జీలను విడుదల చేయాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6నెలల పిఆర్‌సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16నెలల బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనిరవధిక సమ్మెలో కాటారం మండలంలోని ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## కోనంపేటలో క్షుద్రపూజాల ఆనవాళ్లు

**-భయం గుప్పిట్లో మండల ప్రజలు**

**-మండలంలో మూఢ నమ్మకాలపై నీలినీడలు**



మహాముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని కోనంపేట వాటర్ గ్రిడ్ మూడు బజారుల వద్ద క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కలకలంరేపుతున్నాయి. దీంతో మండల ప్రజలు ఆదివారం వచ్చిందంటే భయం గుప్పిట్లో ఉంటున్నారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికే పదేసి సార్లు ఇలాంటి సంఘటనలు జరిగాయి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో మారుమూల పల్లెల్లో మాత్రం మూఢనమ్మకాల భారీ నుండి ప్రజలు బయటకు రావడం లేదనే దానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కొబ్బరికాయ, నిమ్మకాయలు, మొలు, పచ్చముద్ద, నల్లగుడ్డ, కోడిగుడ్డు, నల్లదారం, జిల్లేడు ఆకులు, జీడిగింజ తదితర వస్తువులు సంఘటన స్థలంలో ఉన్నాయి. మూఢనమ్మకాలపై సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని మండలానికి చెందిన పలువురు విద్యావంతులు కోరుతున్నారు.

## నేడు మల్హర్‌లో పుట్ట ప్రజా ఆశీర్వాద యాత్ర

మల్హర్‌రావు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

బిఆర్‌ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర రెండవ రోజులో భాగంగా మండలకేంద్రమైన తాడిచర్ల నుంచి ఉదయం 8గంటలకు ప్రారంభం కానున్నట్లు బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఖమ్మంపల్లి వంతెన నుంచి ఉదయం 8గంటలకు మొదలై 11గంటలకు పెద్దతూండ్ల, గాదంపల్లి, 4గంటలకు కొయ్యూర్ సెంటర్ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాహిత్య రంగంలో అవార్డు అందుకున్న చల్ల సునీత

కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



గుర్రం జాషువా జయంతి సందర్భంగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాప కురాలు డాక్టర్ సరోజనమ్మ సాహిత్య, సేవా, కళా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి గుర్రం జాషువా జీవన సాఫల్య పురస్కారం అవార్డులను అందజేసినట్లు తెలిపారు. సాహిత్య రంగంలో కాటారం కేజీబీవి ప్రిన్సిపాల్ చల్ల సునీత -సంపత్‌ని ఎంపిక చేసి అవార్డును అందజేసినట్లు చల్ల సునీత -సంపత్ తెలిపారు. ఈసందర్భంగా కస్తూరిభా ప్రిన్సిపాల్ సునీత అవార్డును అందుకోవడం పట్ల పలువురు వారికి అభినందనలు తెలియజేశారు.

## దళితులకు 300యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ డిమాండ్**

కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



దళితులకు 300యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని కోరుతూ కేవిపిఎస్ ఆధ్వర్యంలో కాటారం విద్యుత్ ఏఈఈ మేఘనాథ్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, ఢిల్లీ, తమిళనాడులో దళితులకు 300యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా దళితులకు 300 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని, ప్రస్తుతం జీఓ నంబర్ 342ప్రకారం 101ఉచిత కరెంటును ప్రభుత్వం ఇస్తుందని కానీ దళితులకు 101కరెంట్ గురించి పూర్తి సమాచారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఉచిత కరెంటు గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి దళితులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని దళిత కుటుంబాల మీద కరెంటు అధికారుల వేధింపులు ఉండకూడదని, బిల్లుల విషయంలో వారి కరెంట్ కనెక్షన్ కట్ చేయకూడదని వారి కరెంటు సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించాలని అన్నారు.

## కొండ లక్ష్మణ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కాటారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రేపు బుధవారం 27న పద్మశాలి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీమంత్రి, తెలంగాణ జాతిపిత, స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం బాధ్యులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు గాను భూమి పూజ చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పద్మశాలి కులసంఘం జిల్లా, మండలంలోని నాయకులు, కులబంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పద్మశాలి సంఘం బాధ్యులు తెలిపారు.

## హెల్త్‌కేర్‌లో ఫార్మాసిస్టుల పాత్ర ఆవశ్యం




ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :

హెల్త్‌కేర్‌లో ఫార్మాసిస్ట్‌ల పాత్ర ఆవశ్యం అని విశ్రాంత ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.కిషన్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా సోమవారం విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రోజురోజుకు ఫార్మాసిస్ట్ ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కళాశాల అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య గార్లపాటి అచ్చయ్య మాట్లాడుతూ రోగి రక్షణ, మందుల ప్రభావం, తీవ్రతను అంచనా వేయడంలో కూడా ఫార్మాసిస్ట్‌ల ప్రాధాన్యత ఉంటుందని, రోగికి వైద్యునికి మధ్య వారధిగా ఫార్మాసిస్ట్‌లు ఉంటారన్నారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య వై.నరసింహారెడ్డి, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు డా.వి. స్వ రూపరాణి, కళాశాల ఆచార్యులు ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య జె.కృష్ణ వేణి,డా.బి.నాగరాజు, డా.షాయోధ, సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు, ఒప్పంద అధ్యాపకులు డా.సూర్యనారాయణ, డా.సుజాత, డా. భాగ్య, డా.ప్రియాంక పాల్గొన్నారు. అంతకుముందుగా విద్యార్థులకు వ్యాస రచన,రంగోలి పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులను ప్రధానం చేశారు. బోధన, భోదనేతర సిబ్బంది, పాల్గొన్నారు.




## సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎల్ఓసీ అందజేత

మహాముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన దుర్గం దుర్గమ్మకు సిఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.1లక్ష యాభై వేల ఎల్‌ఓసిని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇప్పించినట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దుర్గమ్మకు డయాలసిస్‌కు సంబంధించిన అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సహాయం కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ఆశ్రయి ంచారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.1లక్ష యాభై వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి ఎమ్మెల్యే ఆసుపత్రి సహాయ కులు వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## జ్వరాల విజృంభణతో పడకలు సరిపోక రోగుల అవస్థలు

**-బిజేపి మండల ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్**

మహాముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జ్వరాల విజృంభణతో పడకలు సరిపోక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మహాముత్తారం మండల బిజేపి ప్రధాన కార్యదర్శి మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. నాలుగు పడకల ఆసు పత్రితో 26వేల జనాభ ఉన్న మండలానికి వైద్య సేవలా అని అన్నారు. మహాముత్తారం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిపై ప్రభుత్వ పట్టింపు కరువని అన్నారు. సరిపడ వైద్యులు లేక పగటి వేళల్లో మాత్రమే వైద్యం అని , రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితులలో పట్టణాలలోని ఆసుపత్రులకు పరుగులెడుతు న్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఉండే మండలానిపై ప్రభుత్వాని ఎందుకింత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. పేదలకు ప్రభుత్వ వైద్యం దూరం అయిందని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రులకు పరుగులెడుతూ నిరుపేదలు తమ జేబులను గుల్ల చేసుకుంటున్నారన్నారు.

## రేపు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె)లో రేపు బుధవారం ఉదయం 10:30నిమిషాలకు సొసైటి అధ్యక్షులు చల్ల నారాయణ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశంను నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సిఇఓ ఎడ్ల సతీష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధీకులు అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అధికారులు మాపై దాడికి దిగుతున్నారు.

**పోలీసులకు ఫిర్యాదు చేసిన అంగన్వాడీ టీచర్లు**

ఎల్కతుర్తి,ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమ్మె చేస్తున్న క్రమంలో పై అధికారులు సెంటర్లకు వెళ్లి వేసి ఉన్న తాళాలను పగులగొట్టిమాపై వేరే ప్రాంతానికి చెందిన సూపర్ వైజర్ దాడులు చేస్తున్నారని స్తానిక పోలీస్‌స్టేషన్‌లో అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిఐటియు నాయకులు ఫిర్యాదు చేసినారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ గత 14 రోజుల నుండి అధికారులకు ముందస్తు సమె ్మ నోటీసులు ఇచ్చి సానుకూలంగా సమ్మె చేస్తుంటే మాపై అధికారులు దాడులు చేయిస్తున్నారని అన్నారు.వారిపై చర్యలు తీసుకోవాలని స్తానిక ఎస్సై రాజకుమార్‌కు ఫిర్యాదు చేసినారు. కార్యక్రమంలో టీచర్లు రామాదేవి, మనోహర, అన్నపూర్ణ, సరోజన, అరుణ, జ్యోతి, సరోజన,సిఐటియు రాష్ట్ర కమిటీ మెంబర్ విజయలక్ష్మి, మాధవి, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ఉన్నారు.




# సహకార రంగాల బలోపేతానికి కృషి

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

**హన్మకొండ,ప్రభాతవార్త**

సహకార రంగాల బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస ్యం వినయ్ భాస్కర్ అన్నారు.రిటైర్ట్ పోలీస్ ఆఫీసర్స్ ఏర్పాటు చేసుకున్న నూతన సహకార సమావేశ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లా డుతూ సహకార సంఘాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నానన్నారు.సహకార రంగాలను బలోపేతం చేయడానికి ఆ దిశగా పని చేస్తునా ్ననన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ తోడ్పాటుగా నా వేతనం నుండి రూ.1,16,000వేలు అందించడం జరిగింద న్నారు. ఆర్థికంగా ఆరోగ్యంగా చితికి పోతున్న వంటి వారికి భరోసా కలి ్పంచి ఐక్యత చేయాలని సంకల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు.సహకార రంగంలో ఒకరి కోస



అందరం అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో నిరంతరం సహకారంగా బలోపేతం కోసం పని చేస్తున్నామన్నారు.అందరికీ సహకార వేదికలు ఏర్పాటు చేశామని తెలిపారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ రిటైర్డ్ లెక్చరర్స్ రిటైర్డ్ టీచర్స్ అందరికీ కమూ ్యనిటీ హాల్స్ అని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ రంగంలో ఉన్న కూడా 30 ఏళ్ల అనుబంధంతో మీతో కలిసి పని చేస్తున్నానన్నారు.

# ఆశా వర్కర్లకు స్థిరమైన వేతనం ఇవ్వాలి

**హన్మకొండ,ప్రభాతవార్త**

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు.సోమవారం హన్మకొండ జిల్లాలో ఏకశిలా పార్కు వద్ద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మెను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలేగా ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం శ్రమిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా




విఫలమైందన్నారు.గడిచిన తొమ్మిది ఏళ్లలో పలుమార్లు వినతి పత్రాలు ఆందోళనలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగానే నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు సమ్మెలోకి పోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.గతంతో పోలీస్తేఈ కాలంలో ఆశా వర్కర్లు పనిభారం విపరీతంగా పెరిగిందని పారితోశికంతో పాటు పారితోషి కాలులూని అనేక ఆదనపు పనులను ప్రభుత్వం ఆశలతో చేయిస్తుందని ఆయన విమర్శిం చారు.జీఎన్‌ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను రాబోయే రోజుల్లో తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ సమ్మెలో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు యాకూ బీ,చిన్నబోయిన శ్రీవాణి,ఈసంపెల్లి శోభ,బండి లీల,సింగారపు రమ,చినగారి రాణి,సకినాల ఎల్లక్క తిప్పారపు పద్మ,ఈసంపెల్లి వజ్ర,సుభా షిణి,కరుణలత,శ్వేత పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను మనసారా పూజిద్దాం

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**హన్మకొండ,ప్రభాతవార్త**

మట్టి వినాయకులను మనసారా పూజిద్దామని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం హన్మకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపం దగ్గర హోమం,భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ దంపతులు హాజరై హోమంలో పాల్గొన్నారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.మట్టి వినాయకులను చెరువులో నిమజ్జనం చేసినప్పుడు ఎటువంటి హాని జరగదన్నారు.కాలానికి అనుకూలంగా విభిన్న రంగులు విభిన్న కళాకృతులతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ద్వారా ఏర్పా టు చేసిన విగ్రహాలను పూజిస్తున్నారని వాటిని చెరువులో నిమజ్జనం చేసిన ప్పుడు వాటి వల్ల అనేక జీవులు చనిపోతున్నా యని,తద్వారా పర్యావ రణం కాలుష్యం అవుతుందన్నారు. అందుకే మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. వాడ వాడలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయని ప్రజలంతా సుఖసంతోశాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భీమా వినయ్‌కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 25 ప్రభాతవార్త :**

హన్మకొండ పెద్దమ్మగడ్డ ప్రాంతానికిచెందిన భీమా వినయ్‌కుమార్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యూత్‌కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి గొట్టిముక్కుల సాగరికరావు ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించి జిల్లాపార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, గొట్టిముక్కుల రమా కాంత్ రెడ్డి, రేపల్లెరంగనాథ్, కార్తిక్, పవన్‌లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## ఆ గోవులు బంజరు దొడ్డికి

**వార్త ఎఫెక్ట్**

**పరకాల,ప్రభాతవార్త**

పరకాల పురపాలక సంఘం పరిధిలో విచ్చలవిడిగా వదిలేసిన జన్నే కిడిసిన గోవులను పురపాలక బంజరు దొడ్డికి తరలించారు.ప్రయాణికులకు స్పీడు బ్రేకర్లుగా పరిణమిస్తున్న గోవులను యాజమానులు పాలు పిండుకుని యదేచ్ఛగా రోడ్లపై వదిలి వేస్తుండడంతో చిరు వ్యాపారులు, ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఆదివారంవార్త మినీలో నడిరోడ్డే ఆ గోవులను గోశాల అనే శీర్షికన కథనం ప్రచురించింది.ఆ గోవులను సోమవారం బంజరు దొడ్డికి తరలించినట్లు తెలిసింది.

## వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్**

**హన్మకొండ,ప్రభాతవార్త**



వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐట ియూసి జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాల యం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్మల రామ్మూర్తి ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్ హాజరై మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన వంట కార్మికులు ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించేందుకు తీవ్రంగా శ్రమించి నాణ్యమైన భోజనాన్ని అందిం చడం జరుగుతు ందన్నారు.కానీ ప్రభుత్వం ఒక బియ్యం సరఫరా చేసి మిగతా వస్తువులను వంటకార్మికులు సమకూర్చుకుని భోజనం అందిం చడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని జక్కు రాజుడిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సమ్మెలో సిపిఐ జిల్లా సహాయ కార ్యదర్శి మద్దెల ఎల్లేష్,నాయకులు మాలోతు శంకర్‌నాయక్,రమ,అజ్మత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగులకు చేయుతనిద్దాం

**యూత్ నాయకులు**

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**

మండలంలోని దామెర గ్రామానికి చెందిన యూత్ సభ్యులు వినాయక చవితి నవరాత్రి ఉత్సవంలో భాగంగా యూత్ సభ్యులు ఎంపీటీసీ గ్రామ సర్పంచి ఉపసర్పంచ్‌తో కలిసి హన్మకొండలోని అతిథి అనాద ఆశ్రమంలో ఉన్న దివ్యంగులకు 50కిలోల బియ్యాన్ని ఇచ్చి వారి మనో ధైర్యాన్ని నింపరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడు చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా కాకుండా మంచి విద్యతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారికి తెలియ చేసినారు.ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేసిన యూత్ సభ్యులను గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సంఘ రమేష్‌యాదవ్,సభ్యులు రజాక్,అజెయ్, మణిదీప్, సందీప్, ప్రశాంత్,కరుణాకర్,సాయి పాల్గొన్నారు.



## కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

**- నిరవధిక సమ్మెకు పిలుపు**

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 25 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విదులును బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నానుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో అసోసి యేషన్ నాయకులు డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ రఘు వర్ధన్‌రెడ్డి, ఆర్‌డి ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, వెంకటేష్వర్లు, వందనశ్రీ, కల్పన, శ్రీలత, స్వప్న, మంజుల, రాజశ్రీ, రాజేష్‌రెడ్డి, రమేష్, అమరేందర్‌రెడ్డి, శివప్రసాద్, వైసీ, రాజన్‌బాబు, కుమార్, డాక్టర్ గడ్డం కృష్ణ, డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, కిషన్, సాహితి, సలోని, నీలిమ, కవిత, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్,రుమానా, ఫరీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె ప్రారంభం



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 25 ప్రభాతవార్త :**

రిటైర్డ్ ప్రొ.సారంగపాణి ఫార్మసీ విభాగం దీక్షలను సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నతవిద్య అభివృది చెందడానికి రాష్ట్రంలోని 12యూనివర్శిటీలలో పనిచేస్తున్న 1445 కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని తక్షణమే రెగ్యులర్ చేసి పేద, మధ్యతరగతి ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు చదువును దగ్గర చేయాలంటే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ఉన్నత విద్య అభివృద్ధి చెందుతుదన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలోపెట్టిన విధంగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కోరారు. దీక్షలో డా.ఓ.రవీందర్, డా.బి.ప్రసాద్, డా.మాదాసి కనకయ్య, డా.ఎ.సునీత, డా.కె.సాయిచరణ్, డా.బి.రమాదేవి, డా.కె.భాగ్యలక్ష్మి, డా.ఈ.రాజు కూర్చున్నారు. సా యంత్రం కాంట్రాక్టు అధ్యాపకుల జాక్‌చైర్మన్ డాక్టర్ కర్ణాకర్‌రావు దీక్షలను విరమింప చేశారు. కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరిక దృడత్వం

**కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్**

**హన్మకొండ,ప్రభాతవార్త**



యోగాతో శారీరక దృడత్వం చేకూరుతుందని ఎన్నో ఏళ్లుగా యోగాను భారతీయులు అభ్యసిస్తున్నారని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు.గీతాంజలి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ఆవరణలో హన్మకొండ,వరంగల్ జిల్లా యోగోత్సవం కార్యక్రమాన్ని యోగా అసోషియేషన్ ఆధ్వర ్యంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుందర్‌రాజ్ యాదవ్ హాజరై మాట్లాడుతూ యోగాలతో మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని అన్నారు.అనంతరం యోగా ఆసనాల్లోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో వేణుమాధవ్,వెంకట్,యోగా గురువులు,అసోసియేషన్ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

# మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

**-దేశంలో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-తెలంగాణ తల్లి సోనియమ్మ పథకాలను అమలు చేస్తాం**

**-మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని తెలంగాణ తల్లి సోనియమ్మ పథకాలను అమలు చేసుకుందామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాంప్ర దాయాన్ని నృత్యాలతో ర్యాలీ నిర్వహించి దొంతికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ కలయిక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నాడు నేడు పేద ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వామేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అగ్గిపెట్టె లాంటి ఇండ్లు ఇచ్చారని ఎద్దేవా చేసిన కేసీఆర్ ప్రస్తుతం ఏ ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టకపోవడం ప్రజలను మోసం చేయడం కాదని ఆయన సూటి ప్రశ్న వేశారు. ఎన్నికలకు ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా రైతులతో చలగాటం ఆడటం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల తెలంగాణ తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అందులో ముఖ్యంగా మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇంటి ఖర్చుల కింద నెలకొక్కంటికి 25 వందల రూపాయల నగదు సాయం చేయడంతో పాటు 500 రూపాయలకే గృహ అవసర గ్యాస్ కలెక్షన్‌ను అందజేస్తామని ఆ యి ్ ు స ్ తెలియజేశారు. రాబోయే రోజుల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. యువతకు భరోసా పేరుతో 5 లక్షల రూపాయల వరకు యువతకు చదువుకోవడానికి ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందించడంతో పాటు అండగా నిలుస్తామన్నారు. పోడు భూములకు లాభాను భూములకు ప్రభుత్వ భూములకు ప్రస్తుతం సాగులో ఉన్న రైతులకు అక్కు పత్రాలు కల్పించి శాశ్వత పట్టాలను అంవజేస్తామని అదేవిధంగా ధరణి అనే మహమ్మారి నుండి రైతులకు రక్షణ కల్పిస్తామన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు అదనంగా 500 రూపాయల బోనస్ అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలతో పాటు కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పేద ప్రజల నడ్డి విరగ్గొట్టే ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే పార్టీలకతీతంగా రాజకీయాలకతీతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేసి తీరుతామని మాట తప్పని మడిమతిప్పని ఏకైక పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన గుర్తు చేశారు. అనంతరం నల్లబెల్లి లెంకాలపల్లి, బోలోనపల్లె గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ బిజెపిలకు చెందిన సుమారు 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి దొంతి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ గౌడ్, వైనాల అశోక్, మండల స్థాయి నియోజకవర్గ స్థాయి జిల్లా స్థాయి నాయకులు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సొంతగూటికి చేరిన మహేష్....**

మండల కేంద్రానికి చెందిన భక్తిని మహేష్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి 3 సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు సొసైటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో పార్టీలోని విభేదాల కారణంగా తాను తన సొంత గూడైన కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి, ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలను సోమవారం దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**జేఏసీ నుండి బిజెపిలోకి బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి...**

తెలంగాణ ఏర్పాటు ఉద్యమ సమయంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్న జేఏసీ మండల కన్వీనర్ మామిండ్ల ఐలయ్య గత సంవత్సరం క్రితం భారతీయ జనతా పార్టీలోకి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఇటీవల పార్టీలో స్వేచ్ఛ లేకపోవడంలో పాటు నిర్భందంగా ఉంది అని పేర్కొంటూ సోమవారం తన అనుచరులతో కలిసి తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ ఆ తల్లి రుణం తీర్చుకుంటామని పేర్కొంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.




## రైతన్నకు భరోసా బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే

-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అందరికీ అన్న పెట్టే రైతన్నలకు భరోసా బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అర్షనపల్లి శివారు బోలనపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 15 కుటుంబాలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పెద్ది ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్నాళ్లు దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ నాయ కులకు అభివృద్ధి చేయడం చేతకాకపోగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలపై కపట నాటకంతో సాధ్యానికి వీలుకాని హామీలు గుర్తించే ప్రయత్నం చేయడం సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, క్లస్టర్ ఇంచార్జ్ గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, రాజారాం ప్రతాప్ సింగ్, స్థానిక సర్పంచ్ సృజన లింగమూర్తి, ఎంపీటీసీ బోళ్ల శ్రీలత రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని మహేష్‌ను పార్టీ నుండి సస్పెండ్

నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిఏసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు నల్లబెల్లి గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడాన్ని గమనించిన మండల పార్టీ వారి ఆదేశానుసారం మహేష్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## అవయావ దానంపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



అవయవ దానంపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని వైద్యాధికారి సరోజ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవయవ దానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించి, అయుష్మాన్ భవ పోర్టర్‌లో విద్యాధికారి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పేర్ల నమోదు చేసుకున్నారు. మొదట వైద్య సిబ్బంది నమోదు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి పేర్ల నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు స్వరూపరాణి, హేమలత, లాబ్ టెక్నీషియన్ నవీన్, సిబ్బంది శివాజీ, వెంకట్ రెడ్డి, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు వసుమతి, ఉమ, జమున, రజిత, శ్రీలత పాల్గొన్నారు.

## కాల్ నాయక్ తండాలో పోషణ మహోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు పోషణ పక్షం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పోషణ మహోత్సవ వేడుకలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. చిన్నారులకు బాల్యంలోనే పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అలాగే పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులను రాకుండా చేసుకోవచ్చన్నారు. అంగన్వాడీ టీచర్ గుగులోతు కుందా తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో పలువురు నాయకులు చేరిక



నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కమలాపురం 2వ వార్డులో కాంగ్రెస్, బిజెపి, టిడిపి పార్టీల నుండి 40 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వారికి గౌరవ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ అధ్యక్షులు, 2వ వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, 2వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతురాజు బాబు, నాయకులు దండిగ రమేష్, టౌన్ యూత్ ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్. నాయకులు ముత్తినేని వీరస్వామి, ఉపాధ్యక్షుడు ముత్తినేని శ్రీనివాస్, కార్యదర్శి ముత్తినేని వీరన్న, కోశాధికారి ముత్తినేని సోమేశ్, నాయకులు పెద్ద బీరన్న, శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పైస ప్రశాంత్, పొన్నాల రాజు, జడల శీను, పోతురాజు కొమురయ్య, పోతురాజు రవి, సతీష్, గూడెం రాంబాబు, జుర్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

దుగ్గొండి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని మహాత్మ జ్యోతి బాపులే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు వాలిబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటలలో జిల్లా స్థాయిలో గెలుపొందారు. అఖిల్, ప్రణయ్ కుమార్, అభిలాష్, విఘ్నేశ్వర్, రామ్ చరణ్, రఘువరన్‌లు గెలుపొందారు. రిజనల్ కో ఆర్డినేటర్ మనోహర్ రెడ్డితో బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సుకుమార్, సురేష్, సమత, అనిత, సునీత, బషీర్, కృష్ణమూర్తి, సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలి

-పివైఎల్ జిల్లా కార్యదర్శి సురేష్

నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




గత 10 రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు మొదలై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే గ్రామాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించాలని కోరుతూ మేడపల్లి ప్రాథమిక వైద్యశాలలోని హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డికి పివైఎల్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి దానసరి సురేష్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాలలోని ముంపు ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారి ప్రజలు అంటువ్యాధులకు గురి కావడంతో పాటు విష జ్వరాలతో మంచం పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గునియా లాంటి భయంకరమైన జ్వరాలతో ఆసుపత్రిపాలవుతున్న పట్టించుకునే నాథుడే కరువైయ్యారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రాజు, భాస్కర్, నాగరాజు, జిల్లా నాయకులు భోగి సారంగపాణి, న్యూడెమాక్రసీ గ్రామ కార్యదర్శి రవన్న, ఎల్లాగౌడ్, ప్రశాంత్, రమేష్, వీరన్న, సమ్మయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుడికి పూజలు

**139 రకాల ప్రసాదాలతో నైవేద్యం**





వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్25,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పిట్టావారితోట వీధిలో ఏర్పాటు చేసిన వినయక మండపం వద్ద పూజలు ఘణంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం రాత్రి స్వామివారికి నైవేద్యంగా 139రకాలతో కూడిన ప్రసాదాలు చేసి ఔరా అనిపించారు. మండలంలో ఇన్ని సంవత్సారాల నుండి అన్ని చోట్ల వినాయక ప్రతిమలు పెడుతున్న ఇంత పెద్ద మొత్తంలో ఎక్కువ రకాల ప్రసాదాలు తయారు చేసి నైవేద్యంగా అందించడం ఇదే తొలిసారి ఈవిషయం తెలిసిన స్థానిక భక్తులు ఆయొక్క వినయక మండపం వద్దకు వెళ్ళి దేవుని అందించిన నైవేద్యాలతోపాటు పూజాకార్యక్రమం ను ఆశక్తిగా తిలకించారు.ఇదే విషయంపై కమిటీ వారు మాట్లాడుతూ రోజువారిగా దంపతులు పూజలకు కుర్చుంటూ నేవేద్యాలతో పూజలు చేస్తున్నప్పటికి మావినాయక మండపం నుండి కోత్తగా ఏదైన చేయాలని తలచి 108 ప్రసాదాలతో నైవేద్యంగా అందించాలని ముందుగా భావించాం అని కాని అనుకున్న దాని కంటే ఎక్కువ రకాలు వచ్చాయి అని ఈకార్యక్రమంలో మావీధిలో ఉన్న భక్తులు అందరు తమకు శక్తికి మించి శ్రమించి అందరూ పోటీతత్వంతో చేసి ప్రసాద రకం మళ్ళి చేయకుండా జాగ్రత్త వహించి మెత్తం 139 రకాల ప్రసాదాలను నైవేద్యంగా స్వామీవారికి సమర్పించి ఈకార్యక్రమం విజవంతం చేసినట్లు తెలిపారు.ఈసందర్భంగా మండప అర్చకులు సుబ్రమణ్యశర్మ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఇక్కడ నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నాను అని ఇన్ని రకాల నైవేద్యాలతో స్వామీవారికి నాచేతుల మీదుగా పూజాకార్యక్రమం నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు దీనికోసం శ్రమించిన కమిటీ సభ్యులను,భక్తులను ఆయన అభినందించారు. ప్రత్యేక రకాల ప్రసాదాలు చేసిన తాళ్ళూరి మధుని మండపం వారు విజేతగా ప్రకటించి వెయ్యినూటపదహార్లు బహుమానంగా అందజేశారు ఇదే మండపం వద్ద సోమవారం నాడు అన్నసంతర్పన కార్యక్రమం నిర్వహించారు ఈకార్య క్రమంలో కమిటీ సభ్యులు గుణ్ణం హరిప్రియ, ఆత్మకూరి సునీత,గడ్డం సాయిశ్రీ లక్ష్మి ,కసిరెడ్డి విజయమ్మ, పద్మ, సుందరి, మన్యం శేషారత్నం, తాళ్ళూరి మధు, కేతినేని వీరమణి,సుధ,అత్మకూరి లక్ష్మీవద్మావతి, సాయిలక్ష్మీ, ఒరిగంటి లలిత,అత్మకూరి పట్టాభి రామారావు, కేతినేని శ్రీనివాస్,పెంటయ్య నాయుడు,వెంకటేశ్వర్లు,లక్ష్మణరావు,శ్రీనివాస్,మన్యం సుధకర్,రాంబాబు,వికాస్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కనీస వేతనం చెల్లించాలని ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె



ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆశా వర్కర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సరిత మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంటి వెలుగు, లెప్రసీ,మలేరియా, టీబి తదితర బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మాధవి, అరుణ, కాశింబీ, వినోద, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తు ఆహ్వానం

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఏటూర్‌నాగారంలోగల డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులభర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివ కల్యాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జంతుశాస్త్రం విభాగంలో (1), ఆంగ్లంలో (1), ఫిజికల్ డైరెక్టర్ (పీడీ 1) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 26 నుండి 28 వరకు ఆసక్తి, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి సెట్, నెట్ పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. డెమో మరియు మెరిట్ ప్రాతిపదికన ఈనెల 29న ఉదయం 10. గం॥ హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8978905817, 911073723, 9951537331 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఓటరు నమోదు, సీజనల్ వ్యాధులపై కళాప్రదర్శన

**-సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమం**



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: కలెక్టర్, డిపిఆర్ఓ ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయిన పల్లి, పాపల్లి, దొడ్ల గ్రామాల్లో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారధి రాగుల శంకర్ బృందం చేత ఓటర్ నమోదుపై కళారూపాల చేత అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆట పాటలతో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటురు నమోదు చేసుకోవాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మార్త రవి, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, కనకం రాజేందర్, ఎండి.రహీమొద్దీన్, రేలా విజయ్, అమ్ముపాట తిరుపతి, రేలా కుమార్, రామంచ సురేష్, ఉండ్రతి భాస్కర్, గోల్కొండ నరేష్, గొరారపు రాజు, కామెర దీపక్, మొగిలిచర్ల రాము,పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తు ఆహ్వానం

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఏటూర్‌నాగారంలోగల డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులభర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివ కల్యాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జంతుశాస్త్రం విభాగంలో (1), ఆంగ్లంలో (1), ఫిజికల్ డైరెక్టర్ (పీడీ 1) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 26 నుండి 28 వరకు ఆసక్తి, అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి సెట్, నెట్ పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. డెమో మరియు మెరిట్ ప్రాతిపదికన ఈనెల 29న ఉదయం 10. గం॥ హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8978905817, 911073723, 9951537331 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఎరుకల కుల సంఘం మండల నూతన కమిటీ



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలోని ఎరుకల కులస్తుందరూ ఆదివాసీ భవన ములో సమావేశమై తెలంగాణ ఎరుకల కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు కూరాకుల సమ్మయ్య, జిల్లా నాయకులు పాలకుర్తి సమ్మయ్య వారి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎరుకల సంఘం ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా సాల్ల లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా జగన్నాధం నాగసాగర్, కేతిరి రాజు, శ్రీరాముల రాజేష్, కార్యదర్శిగా సుల్తాన్ రాజయ్య, కోశాధికారిగా సాల్ల సాంబశివరావు, పులిచేరి రవి, ప్రచార కార్యదర్శిగా కేంసర్తి రమేష్, రేబెల్లి కిరణ్, సుల్తాన్ రాజు, కార్యవర్గ సభ్యులుగా కేతిరి సారయ్య, జగన్నాధం తదితరులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సాల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎరుకల కులస్తుందరూ ఏకమై మన హక్కుల కొరకు, మన ఉనికి కొరకు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం ఐటీడీఏ ప్రాంగణంలో గల కొమరం భీమ్ విగ్రహం వద్ద హాజరై కొమర భీమ్‌కి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.

## గణనాధుని సన్నిధిలో మహా అన్నదానం



మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో మహా గణనాధుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్నదానం కార్యక్రమానికి సహకరించిన దాతలు కోడం బాలకృష్ణ, బోనుగు సతీష్, గొల్లపల్లి సతీష్, చింతపల్లి సాంబశివరావు, బట్ట వసంతరావు తో పాటు గ్రామ ప్రజలు వారి వంతుగా వారి సహాయక సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణక్కపేట గ్రామప్రజలతో పాటు చుట్టుప్కల గ్రామాల ప్రజలు పాద సంచరకులు, ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ మహా అన్నదానం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ముందుండి యూత్‌కి మంచి మంచి సలహాలు ఇస్తూ యూత్ వెంటి ఉండి వారి యొక్క సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలందరికీ అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ యూత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

**-పస్ర ఎస్ఐ ఎస్‌కే.మస్తాన్**



పస్ర ప్రభాతవార్త: పస్ర ఎస్ఐ ఎస్‌కే.మస్తాన్ సోమవారం గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. మొద్దులగూడెం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు మొద్దులగూడెం శివారులోని అడవిలో గాంధీనగర్ గ్రామానికి చెందిన కుంతావత్ సరిత గుడుంబా స్థావరం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తూ పట్టుబడింది. ఈమె వద్ద నుండి 5 లీటర్ల గుడుంబాతో పాటు తయారీ సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా గుడుంబా తయారు చేసిన అమ్మిన ఉపేక్షించేది లేదని చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతయాని అన్నారు.

## నా స్థలంలో మృతదేహానికి ఆశ్రయం కల్పించాను

**-వేరే వారు వారి కార్యాలయంలో చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదం**

**-పల్లపు పున్నయ్య**



పస్ర ప్రభాతవార్త: పేద కుటుంబానికి చెందిన వెంకటేష్ మరణిస్తే ఆశ్రయం కల్పించానని ఆ స్థలం యజమాని పల్లపు పున్నయ్య తెలిపారు. గత 30 సంవత్సరాలు క్రితం కొనుగోలు చేసిన పూర్తి ఆధారములు ఉన్నాయని ఆయన తెలిపారు. అకస్మాత్తుగా మరణించిన వెంకటేష్ కుటుంబ పరిస్థితి నా మనసును ఎంతో కదిలించింది. ప్రగాడా సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. దీన్ని గ్రామస్తులు, అధికారులు గమనించగలరని పల్లపు పున్నయ్య తెలిపారు. నా స్వస్థలంలో వెంకటేష్ మృతదేహానికి ఆశ్రయం కల్పిస్తే వేరే సంఘం నాయకులు వారికి చెందిన కార్యాలయంలో ఆశ్రయం కల్పించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.

## కనీస వేతనం చెల్లించాలని ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆశా వర్కర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సరిత మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మాధవి, అరుణ, కాశింబీ, వినోద, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి సిఎం కేసీఆర్ కృషి



మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామ చెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి అల్లు నాగమణితో కలసి చేప పిల్లలను వదిలారు. అనంతరం మత్స్యకార సంఘం జిల్లా చైర్మన్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చేపపిల్లల పంపిణీ పథకం ఫలితాలు ప్రతి మత్స్యకార కుటుంబానికి చేరుతుందన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకారునికి సొసైటిలో సభ్యత్వం ఇంచ్చేలా ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. చేపల వంటకాలను ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా కేంద్రంలో ఫిష్‌ఫుడ్ ఔట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా చెరువుల్లో చేపపిల్లలను వదలడంతో పాటు సబ్సిడిపై వలలు, వాహనాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు సీతారాములు, సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపిటిసి ఉప్పలయ్య, ముద్దం వీరారెడ్డి, తమ్మెర వీరభద్రరావు, చల్లా సహదేవ్, బ్రహ్మయ్య, సైదులు, ధనుంజయ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నాగరాజు, నర్సింహులపేట, మంద వెంకన్న, శ్రీనివాస్, ఐలయ్య, బిక్షం, నారాయణ, సాయిలు, రాజు, ముత్తయ్య, వీరేష్, యాకయ్య, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటైన హార్టికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాట్ల పరిశీలన

## ఈ యెడాది నుండే తరగతుల ప్రారంభం

### రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త

మాట ఇస్తే అమలు జరుపడం సిఎం కేసీఆర్ నైజం అని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం మండలంలోని మల్యాల గ్రామంలో ఇటీవల మంజూరైన హార్టికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హార్టికల్చర్ కళాశాలలో ఈ యెడాది నుండే తరగతులు ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో మహబూబాబాద్ విద్యాహబ్‌గా మారిందన్నారు. రైతుబిడ్డ కేసిఆర్ వ్యవసాయంలో నూతన విప్లవాన్ని సృష్టిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ ఉద్యానవన డిగ్రీ కళాశాల ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలతోపాటు హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకావడంతో సిఎం కేసీఆర్ పట్ల ఆదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పి చంద్రమోహన్, విసి నీరజ, రిజిస్టర్ భగవాన్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఆర్డివో అలివేలు, తహశీల్దారు ఇమ్మానియేల్, ప్రొఫెసర్‌లు, అధికారులు పాల్గొన్నారు.




# డేంజర్ జోన్ గృహలకు పరిహారం ఇవ్వకుంటే పోరాటమే

## దుమ్ము, ధూళి వల్ల రోగాల భారిన పడుతున్నాం...

## 20రోజుల్లో స్పష్టమైన హమీ ఇవ్వకుంటే జెన్‌కో, ఓసిపిని ముట్టడిస్తాం...

### తాడిచర్ల భూనిర్వాసితులు



మల్హర్‌రావు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1లో గల డేంజర్ జోన్ గృహల సేకరణకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసి పది నెలలు గడుస్తున్నా నేటికి కూడా భూసేకరణ ప్రక్రియ మొదలు కాకపోవడంతో నిర్వాసితులు టియస్ జెన్‌కో, ఓసిపి పనులను అడ్డుకుంటామని తాడిచర్ల భూనిర్వాసితులు హెచ్చరించారు. సోమవారం తాడిచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో భూనిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో భూనిర్వాసితులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 20.10.2008లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపి జెన్‌కో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేసి తమ భూముల్లో విలువైన బొగ్గు నిల్వలు ఉన్నాయని తమ భూములతో పాటు ఇండ్లు సేకరించి పరిహారం అందజేస్తామని చెప్పి తమ విలువైన భూములను సేకరించి డేంజర్ జోన్‌లో ఉన్న 359.23ఎకరాల్లో ఉన్న నివాస గృహలు డేంజర్ జోన్‌గా ప్రకటించి సేకరణకు కాలయాపన చేశారన్నారు. భూనిర్వాసితుల పోరాట ఫలితంగా ఇటీవల జెన్‌కో సిఅండ్ఎండి డేంజర్ జోన్‌లో ఉన్న గృహలైన 2623గృహలకు టియస్ జెన్‌కో సీరిస్‌తో నెంబర్లు అలాట్ చేసి ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసి నేటికి పది నెలలు గడుస్తున్నా సేకరణకు కాలయాపన చేయడం వల్ల తాము ఓసిపిలో పెడుతున్న బ్లాస్టింగ్ పేలుళ్ల వల్ల దుమ్ము, ధూళితో అనేక రోగాల భారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపెద్ద బ్లాస్టింగ్ పేలుళ్లతో ఇండ్ల గోడలు బీటలు వారి కూలుతున్నాయని, కొత్తకొత్త రోగాలతో నరకయాతన పడాల్సి వస్తుందని తెలిపారు. తమను జెన్‌కో అధికారులు, ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాల నుంచి మోసం చేయాలని చూస్తున్నారని ఆవేదనకు గురయ్యారు. తాడిచర్ల ఓసిపిలో గల డేంజర్ జోన్ గృహల సేకరణకు టియస్ జెన్‌కో డైరెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు 20రోజుల వ్యవధిలో స్పష్టమైన హమీ ఇవ్వకుంటే చెల్పూర్ పవర్ ప్లాంట్‌లో గల మూడు ప్రధాన ద్వారాలను మూడు వేల మందితో పాటు 2వేల మందితో తాడిచర్ల ఓసిపి పనులు నిర్వీరామంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి బిజెపి, కాంగ్రెస్, సీపిఐ, సీపిఎం, ప్రజాసంఘాలు, విద్యావంతులు మద్దతు తెలుపాలని కోరారు. తమ ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించని పక్షంలో రానున్న ఎన్నికలను కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు ఇందారపు చంద్రయ్య, బండి స్వామి, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, కేసారపు చంద్రయ్య, హజ్మత్ అలీ, కేసారపు నరేష్, పైడాకుల సమ్మయ్య, రామిడి గట్టయ్య, రావుల ఆంజనేయులు, మీనుగు నాగేష్, తోకల గణేష్, కోట రాజయ్య, ఇందారపు ప్రభాకర్, రామిడి శ్రీనివాస్‌తో పాటు నాలుగు వందల మంది మహిళలు, పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారంగా పోస్టులు చేస్తే చర్యలు

## జిల్లా ఎస్పి చంద్రమోహన్



మహబూబాబాద్, ప్రభాతవార్త

సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారంగా, అసభ్యంగా పోస్టులు పెడితే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి చంద్రమోహన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాలైన వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లను సక్రమంగా వాడుకోవాలన్నారు. అలాకాకుండా ఒక వ్యక్తికి, సామాజిక వర్గానికి, పార్టీల స్వేచ్ఛభద్రతకు, గౌరవానికి భంగం కలిగే విధంగా సోషల్‌మీడియా వేదికగా హై ప్రొఫైల్ వివిపిలను టార్గెట్ చేసి కించపరిచే విధంగా పోస్టులు పెట్టడం, వ్యంగ్యంగా మిమిలు, ఫోటో మార్ఫింగ్‌లు, వీడియోలుపెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రెచ్చగొట్టే, కోపోద్రేకంగా ఉండే పోస్టులను ఎవరైనా పోస్టు చేస్తే శాంతి భద్రతలకు కూడా భంగం కలుగుతుందన్నారు. గ్రూప్ అడ్మిన్ తక్షణమే వాటిని తొలగించాలని లేనిపక్షంలో పోస్టు చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజి యాక్ట్ 2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సోమేశ్వరి



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :

డివిజన్ కేంద్రంలోని లయోల హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న జి.సోమేశ్వరి అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాపోటీలకు ఎంపికైంది. ఈనెల 30న అదేవిధంగా అక్టోబరు 1,2తేదీలలోనిజామాబాద్ అర్మూర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొననుందని, ఈ సందర్భంగా సోమవారం పాఠశాల కరస్పాండెంట్ పి.శ్రీధర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, స్కూల్ డైరెక్టర్లు సాంబరి సత్యనారాయణ, మండల శంకర్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది టి.మధు, ఎన్.సుధాకర్, పి.రమేష్, బి.వీరేష్, కె.రమేష్, పి.చంద్రమోహన్, ఇ.రవీందర్, పీఈటీ సిహెచ్.సుధాకర్, మేఘమాల, మంజుల, వసంత, శ్రీలత, జయప్రద, ఎలేంద్ర పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

మహబూబాబాద్, సెప్టెంబర్25, ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ సాగుపై జిల్లా, మండలాల ఏఈవోలు రైతులకు అవగాహన కల్పించాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని రైతువేదికలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్‌ఫామ్‌సాగుపై రైతులకు అధిక లాభదాయకంగా ఉంటుందన్నారు. పియం కిసాన్ పథకం, రైతుబంధు, రైతుభీమా పథకాల గురించి మండలాల వారిగా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, డివిజన్ ఏడిఏ లక్ష్మినారాయణ, మరిపెడ ఎడిఏ శోభన్‌బాబు, టెక్నికల్ ఎడిఏ రాజనరేందర్, టెక్నికల్ ఎవో సారయ్య, అన్ని మండలాల ఏవోలు, ఉద్యానవన అధికారులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

## నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా, నగరంలో 24 నిమజ్జన ప్రాంతాలు పరిశీలన

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి జిడబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో నగర పరిధిలోని నిమజ్జన ప్రాంతాలైన కోటచెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, కట్టమల్లన్న చెరువు, ఉర్సు చెరువు, బెస్తం చెరువు ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం బల్దియా నేతృత్యంలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గణేష్ నిమజ్జనం సులభంగా జరుగుటకు గాను బల్దియా పరిధిలోని హన్మకొండ, వరంగల్‌లోని 24 నిమజ్జన ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గణేష్ విగ్రహాల సునాయసంగా నిమజ్జనం నిమిత్తం 24 క్రేన్లతో పాటు ప్రత్యేకంగా హైదరాబాద్‌లో ఉపయోగించే భారీ క్రేన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో చేస్తున్న శానిటేషన్, హైమాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా సిద్ధంగా ఉండాలన్నారు. పోలీసు బందోబస్తు, నీటి పారుదల, విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచయనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషా శివ కుమార్, మరుపల్ల రవి, గుండు చందన పూర్ణచందర్, అరుణ విక్టర్‌తో పాటు బల్దియా ఎస్ఇ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఇఇలు సంజయ్, శ్రీనివాస్, డి రవికిరణ్ ఎఇలు హబీబ్, సంతోష్, నరేష్, ఎస్ఐలు ధరమ్ సింగ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.








## అలంకరణ మండపాలకు బహుమతులు ప్రదానం

**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త:**



గణపతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రాధకృష్ణ, గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మట్టి వినాయక ప్రతిమలతో మంచి అలంకరణతఓ ఆధ్యాతినమకంగా ఏర్పాటు చేసిన వినాయకులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నరేందర్ సోమవార ముఖ్య అతిధిగా హాజరయ్యారు. శ్రీగణేష్ ఉత్సవ సమితి ఎంపిక చేసిన వారిలో డ్రా తీసి ఎమ్మెల్యే బహుమతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాల సందర్భంగా తూర్పు నియోజకవర్గంలోని కాలనీలో భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాధులను గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక వారికి బహుమతులు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సమితిని వారిని అభినందించారు. వచ్చే ఏడాది భక్తి గణపతి ఉత్సవాల్లో మట్టి గణపతిని పూజించి సాంస్కృతిక సంప్రదాయ బద్దంగా పూజించే వారిని ఎంపిక చేసి మొదటి బహుమతిగా ఐదులక్షలు, రెండో బహుమతి మూడు లక్షలు, మూడో బహుమతి రెండు లక్షలు తాను అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన నవీన్, శ్రీగణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు క్యాతం రవీందర్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, సమితి సభ్యులు డివిజన్ ముఖ్య నాయకు, యూత్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హైందవ రాష్ట్ర సిద్దాంతకర్త పండిట్ దీన్ దయాళ్

### అణిచివేతను ధాటి ఉద్యమానికి జీవం పోసిన ఘనుడు

### హిందూ భారతీయ సంస్కృతికి జీవం పోసిన మహనీయుడు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

భారతీయ సంస్కృతిని హైందవ సిద్దాంత ధర్మాన్ని కాపాడిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం పండిట్ దీన్ దయాళ్ 78వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో వరంగల్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ 1916 ఉత్తరప్రదేశ్ లో జన్మించిన అయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్యక్షుడుగా, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్దాత కర్తగా పనిచేసాడని అన్నారు. అప్పటి స్వయం సేవక్‌లో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారని తెలిపారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరనాంతరం పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయపథంలో నడిపించి ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక స్వదేశ్‌లకు సంపాదకీయులుగా వ్యవహరించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్.ఎస్.ఎస్ పై కూడా మోపి ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తరప్రదేశ్‌లో దీనదయాళ్‌జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా హిమాలయ అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈ లోగా గాంధీజీ హత్యానేరంలో ఆర్.ఎస్.ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతాయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యయ, అటల్ జీ, జగన్నాథరావుజీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరికొందరు యువకులకు అప్పగించారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్ని కలలో పోటీ చేసిన నాలుగు జీతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తర్వాత కాశ్మీర్‌లో సత్యాగ్రహం చేసిన ముఖర్జీ అనుమానాస్పద మరణం చెందటం జరిగింది. డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశవ్యాప్తంగా పటిష్ఠ పరయిన ఘనత దీనదయాళ్‌జీకి, ఆయన సహచరులకు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు వెంకటేష్, మాచర్ల దీన్ దయాల్, మాచర్ల చిన్నారావు, ఒంటెల ప్రసాద్, మాచర్ల రవీందర్, చిలువేరు రాజేందర్, దుస్సా శివప్రసాద్, బైరి నాగరాజు, కారంపూడి ఉమేష్, మైదం వీరస్వామి, సామల నిరంజన్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికెఎం కళాశాలకు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలగా నామకరణం

### ఉత్తర్వులను కళాశాల యాజమాన్యానికి అందించిన ఎమ్మెల్యే నన్నపునేని

**పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సికెఎం కళాశాలను ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వపరం చేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఆచార్య చందాకాంతయ్య స్మారక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలగా నామకరణం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆ ఉత్తర్వులను ఎమ్మెల్యే నరేందర్ స్వయంగా కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు యాజమాన్యానికి అందించారు. ఈ సందర్భంగా ఆచార్య చందా కాంతయ్య, ప్రొపెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానీయులు ప్రొపెసర్ జయశంకర్‌తో పాటు ఎందరో మహనీయులు ప్రిన్సిపాల్‌గా సేవలు అందించిన ఈ కళాశాలను ముఖ్యమంత్రి జి.ఓ 44 అమలుతో చారిత్రాక నిర్ణయం ద్వారా సికెఎం కళాశాల ప్రభుత్వ పరం చేయడమే కాక చందాకాంతయ్య స్మారక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలగా నామకరణం జరిగి ఉత్తర్వులు పొందడం అది తన హాయంలో జరగడం చాలా సంతోషంగ ఉందన్నారు కళాశాలలో పని చేస్తున్న 67 మంది ఉద్యోగులను ఔట్ సోర్సింగ్‌లో ఉన్న వాళ్లను కాంట్రాక్ట్ బేసిక్, ఎయిడెడ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవడం జరిగిందని, అంతిమంగా ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విధంగా ప్రభుత్వం అడుగులేస్తుందన్నారు. సిఎం కేసిఆర్ మనస్ఫూర్తిగా ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని స్వయంగా వారే తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

### వరంగల్ తూర్పు బిజెపి నాయకులు డా.వన్నాల వెంకటరమణ

**వరంగల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

స్వయం సేవక్ సంఘ్ నిర్మాణ కర్త బిజెపి హైందవ సిద్దాంత కర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని వరంగల్ తుర్పు బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. సోమవారం పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో 1916 సెప్టెంబర్ 25వ జన్మించి అసమాన్య వ్యక్తిగా ఒక శక్తిగా ఎదిగిన మహనీయుడని అన్నారు. కొందరు మరణించే వరకు జీవిస్తారు మరికొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు ఆ రెండోకవకు చెందినవారు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. భారతీయ రాజకీయ నాయకుడు సమగ్ర మానవతా భావాజాలం యొక్క ప్రతిపాదకుడు భారతీయ జనతా పార్టీ యొక్క పూర్వపు రాజకీయ పార్టీ భారతీయ జన సంఘ్ నాయకుడని కొనియాడారు. ఆయన ఆలోచనలు, ఆచరణీయత సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆదర్శనీయం అట్టడుగునా ఉన్న వ్యక్తికి తొలి ప్రభుత్వ ప్రయోజనం చేకూరాలన్నా వారి అంత్యోదయ ప్రేరణ, ఏకాత్మ మానవతావాదం అందుకు నిదర్శనం అని అన్నారు. వ్యక్తి, సమాజం వేరు కావని రెండింటిలో ఒకే ఆత్మ ఉంటుందంటూ భారత సమగ్ర అభివృద్ధికై పాటుపడిన అయన జయంతి సందర్భంగా ఆ మానీయునికి ఘన నివాళులు అర్పించడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు మార్టిన్ లూథర్, జన్ను సుబ్రహ్మణ్యం, సంఘని జగదీశ్వర్, చిలువేరు రాజేందర్, ఉదయ్ సింగ్, కమలాకర్, రాజకుమార్, గాదె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*కొడకండ్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీతోనే అన్నివర్గాలు అభివృద్ధి చెందాయని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి బీఆర్ఎస్‌పార్టీ బలమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన మంత్రి క్యాంపు కార్యాలయానికి మంత్రి దయాకర్‌రావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే అన్నివర్గాలు అభివృద్ధి చెందాయని, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి జరిగిందని, ప్రజలు మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. సర్వేలన్నీకూడా మనవైపే ఉన్నాయని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, అందుకు ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడివలే కృషిచేసి పార్టీని గెలిపించాలన్నారు. మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మసురం సువర్ణమోహన్, రంగాపురం



గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులను మంత్రి దయాకర్‌రావు కండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం బొంబాయి బజార్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మండల ఎన్నికల ఇన్‌చార్జి భాను కిరణ్, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మీ, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, మహిళ అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ, ఉపాధ్యక్షుడు ఎండి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సదస్సుకు తరలిన ముదిరాజులు

*తరిగొప్పుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన ముదిరాజ్ చైతన్యసభకు తరిగొప్పుల మండలకేంద్రం నుంచి ముదిరాజులు పెద్దఎత్తున ర్యాలీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సుంకరి నర్సింహులు మాట్లాడుతూ నియోజకవర్గంలో యాభైవేల ఓట్లు కలిగిన ముదిరాజ్ సమాజాన్ని చిన్నచూపుగా కేవలం ఓటుబ్యాంకు కొరకు వాడుకుంటున్న పార్టీలకు బుద్ధిచెప్పేవిధంగా మన ముదిరాజ్‌లు సత్తాచూపించాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజ్ యువత ఏకతాటిపైకి వచ్చి ముదిరాజులకు గుర్తింపు వచ్చేవరకు ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో దండెబోయిన రాములు, చిలువేరు ఉప్పలయ్య, సతీష్, మహేందర్, మధు, బాలరాజు, ఐలయ్య, కనకయ్య, కనకరాజు, రవి, రాజేందర్, సాంబరాజు పాల్గొన్నారు.

## మహిళ కమ్యూనిటిహాల్‌కు నిధులు మంజూరు చేసిన కడియం

*చిల్పూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



మండలంలోని కొండాపూర్ గ్రామ మహిళా కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పదిలక్షలు మంజూరు చేయగా సోమవారం భూమిపూజ పనులను సర్పంచ్ లోడెం రజిత రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కౌడ సంపత్, వార్డుసభ్యులు గాలి కనకయ్య, జొడుముంతల అరుణ, శోభ, ఉప్పరి అరుంధతి, భూక్య భుజ్జమ్మ, వీరన్న, కూరపాటి దేవేందర్, బండారి వేణు, గాలి ప్రవీణ, ప్రకాష్, రాజు, రామకృష్ణ, వీరన్న, రాజయ్య, కిట్టయ్య, రమేష్, నరేష్, వీఓలు రమాదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన క్లస్టర్ ఎన్నికల కార్యాలయం

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

మండలంలోని తాటికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభించనున్న తాటికొండ క్లస్టర్ ఎన్నికల కార్యాలయం ప్రారంభానికి ముస్తాబైంది. ఈసందర్భంగా సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలు కార్యాలయంలో కడియంకు స్వాగతం పలికె ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్‌రెడ్డి, జిల్లా నాయకులు సనాది రాజు, అక్కినపల్లి బాలరాజు, భాస్కర్, ఐలోని సుధాకర్, భూషిరెడ్డి మల్లారెడ్డి, చల్లా రాజిరెడ్డి, అక్కినపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.



## మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



మహిళ సంఘాల మహిళలు బ్యాంక్‌రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్‌లో ఏపీజీవీబీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు కోటిరూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని రుణాలను కేటాయించిన సమయంలో చెల్లించి తిరిగి రుణాలు పొందాలని సూచించారు. అదేవిధంగా తమ బ్యాంకు ద్వారా ముద్రలోన్లు, బర్రెలకు, గొర్రెలకు విద్యారుణాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఆర్ఎం.సమత, బ్రాంచ్ మేనేజర్‌సురేష్ కుమార్, సిబ్బంది శామిల్, శ్రీనివాస్, అశోక్, రవీందర్, అనిత పాల్గొన్నారు.

## ఘనంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



బీజేపీ పూర్వపు జన సంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్‌ధయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సోమ వారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ నేటి బీజేపీ పూర్వపు స్వరూపం జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏకాత్మత మానవవాదం సైద్ధాంతికవాద సృష్టికర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అన్నారు. ఆయన ఆశయాలతో బీజేపీ నేడు దేశంలో అధికారం సాధించిందని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవికుమార్, కదుదుల నిరంజన్‌రెడ్డి రామారావు, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

*జఫర్‌గడ్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



మండలంలోని కూనూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని శనబోయిన పూజశ్రీ రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైందనీ పీఈటీ యాదగిరి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో జరిగిన ఉమ్మడిజిల్లా బాల్‌బ్యాడ్మింటన్ 14సంవత్సరాల లోపు విద్యార్థుల విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. ఈనెల 30న నిజమాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో పూజశ్రీని ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, స్వరూప, వేణు, విజయశ్రీ, సిరాజ్, శంకర్, ఉమా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దేవరుప్పుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యుల డాక్టర్ పూజ మండలంలోని కామారెడ్డిగూడెం స్పెషల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించి స్పెషల్ క్యాంపు నిర్వహించి గ్రామంలో 251ఓపీ చూడగా వారిలో పదిమంది జ్వరంతో బాధపడుతున్నట్లు వారి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, వసంత, రామకృష్ణ, పర్వీన్, బిల్ల యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

జీపీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్‌చేయాలని జీవో నంబర్ 60ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలో జీపీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయంలో అధికారికి నోటీసు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె సందర్భంగా సమ్మె విరమిస్తే డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నెలరోజులు గడిచినప్పటికీ పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించలేదని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. జీపీ కార్మికులపట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తుందని, సామాజికంగా ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాలు జీపీసిబ్బంది ఉన్నారన్నారు. కార్యక్రమంలోజీపీ కార్మికులు ఎ.కుమార్, కె.రమేష్, రాము, సోమశేఖర్, యాదగిరి, పరంజ్యోతి, యాకూబ్, అంజయ్య, రాములు, కృష్ణ, రాజు పాల్గొన్నారు.



**-దేవరుప్పులలో...:** జీపీసిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయు ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది స్థానిక ఎంపీడీవో సురేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీఐటీయు అధ్యక్షుడు బస్వ రామ్‌చంద్రయ్య మాట్లాడుతూ మొదటి పీఆర్‌సీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, రెండవ పీఆర్‌సీలో జీపీసిబ్బంది డిమాండ్లను చూడాలని లేనిపక్షంలో వాయిదా వేసిన సమ్మెను తిరిగి జేఏసీ ఆధ్వర్యంలో ఆంధోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగారపు రమేష్, శ్రీనివాస్, పరమేశ్వర్, సోమరాజు, యాకయ్య, పద్మ, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## రేషన్‌కార్డు దారులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి

**- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



రేషన్‌కార్డు దారులందరూ కూడా ఈ-కేవైసీ చేయించుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. రేషన్‌కార్డులో ఉన్న ప్రతీ ఒక్కరూ రేషన్ దుకాణంలో వేలిముద్ర, ఐరీష్ ద్వారా ఈ-కేవైసీ చేయించుకొని వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 30వరకు రేషన్‌దుకాణాలు తెరిచి ఉంచవలేనని సంబంధిత రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ-కేవైసీ చేయడానికి చివరి తేదీ అంటూ ఏమీ లేదని, ఎలాంటి ఛార్జీలు కూడా లేవని తెలిపారు. రేషన్‌షాపులు తీయని యెడల అట్టి డీలర్లపై తగు చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని రేషన్‌కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఈసందర్భంగా తెలిపారు.

## విఘ్నరాజ ఉత్సవ కమిటీ గణనాథునికి 221రకాల నైవేద్యాల సమర్పణ

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలోని జనగామ రోడ్డుకు ఉన్న విఘ్నరాజ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయకస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వరోజు గణనాథునికి వేదపండితులు గంగుశ్రవణ్ శర్మ ఆధ్వర్యంలో 221రకాల నైవేద్యాలు సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో జనగామ రోడ్డులోని విగ్నేశ్వరుడు గత పదేళ్లుగా దిగ్విజయంగా పూర్తిచేసుకుని అంగరంగ వైభవంగా కన్నులపండువగా భక్తుల కోరికలె తీర్చే విఘ్నారాజ ఉత్సవ కమిటీ గణనాథుని మండపంలో మహిళలు అత్యధికంగా నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించడంతో భక్తపారవశ్యం నెలకొంది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారోజు ఉపేంద్రచారి, సభ్యులు కాటబత్తిని సోమేశ్వర్, సమ్మయ్య, రవికుమార్, ఉప్పలచారి, వీరన్న, సోమేశ్వరచారి, కృష్ణమూర్తి, అంజనేయులు, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ అందచేత

*బచ్చన్నపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

పేద ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పోచన్నపేట గ్రామంలో బాడీఫ్రీజర్‌ను లయన్స్‌క్లబ్ ఆఫ్ శ్రీసాయి ఆధ్వర్యంలో జోన్‌చైర్మన్ తీగల సిద్దిమల్లయ్య, మేకల బాలగంగాధర్‌రెడ్డి సహకారంతో లయన్స్‌క్లబ్‌తరుపున పోచన్నపేట గ్రామానికి అందచేశారు. కార్యక్రమంలో రీజనల్‌చైర్మన్ లయన్స్‌క్లబ్ కదిరి రాజశేఖర్, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, మంచాల రవీందర్, తిరుపతిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్, నరేందర్, మహేందర్‌రెడ్డి, డాక్టర్ రఘు, నర్సిరెడ్డి, ఎంపీటీసీ మామిడి అరుణ, ఐలయ్య, సర్పంచ్ గట్టు మంజుల, ప్రవీణ్, ఫీరోజ్, రాజేశ్వర్, మేకల రంగారెడ్డి పాల్గొన్నారు.




## సోషల్ మీడియాలో తప్పుడు ప్రకటనలు ప్రచారం చేసిన వ్యక్తులపై కేసునమోదు

**-ఏసీపీ రఘుచందర్**

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

గత కొద్దికాలంగా మండలపరిధిలో కొంతమందిరాజకీయ నాయకులపై అసత్య తప్పుడు ఆరోపణలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందగా అట్టి ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ స్థానికపోలీస్ వరంగల్ సీపీ రంగనాథ్ సోషల్ మీడియాలో జరగుతున్న అంశాలపై పలు సూచనలు హెచ్చరికలు జారీచేశారన్నారు. అయినప్పటికీ కొంతమంది తమ వైఖరి మార్చుకోవడం లేదని, వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఫేస్‌బుక్, ఇన్స్‌గ్రామ్ యూట్యూబ్ సోషల్ మీడియా వేదికలలో దుష్ప్రచారాలుచేస్తూ ప్రజాశాంతిని భంగం కలిగేలా రెచ్చగొట్టే అసత్యపు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. త్వరలో వస్తున్న ఎలక్షన్లనుదృష్టిలో పెట్టుకుని ఏవిధమైన ప్రకటనలు, ప్రచారాలు, ఆరోపణలు చేయడం వల్ల ప్రజాశాంతికి విఘాతం కలిగే అవకాశం ఉన్నందున అట్టివారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నేరారోపణ ఎదుర్కొన్న వ్యక్తుల సిమ్‌కార్డ్, మొబైల్‌ఫోన్, ల్యాప్‌టాప్, వస్తువులు సీజ్‌చేసి కోర్టులో హాజరుపర్చడం జరుగుతుందన్నారు. ప్రజలకు, రాజకీయపార్టీల నాయకులకు పోలీసుల విజ్ఞప్తి ఏమిటంటే మీరు ఫార్వర్డ్ చేసే మెసేజ్ లేదా ఫోటో ఆడియో, వీడియో జాగ్రత్తగా విషయం తెలుసుకుని మాత్రమే పోస్టు చేయాలన్నారు. అమాయకులు కూడా చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందని గమనించాలని కోరారు.

## మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ

*దేవరుప్పుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



మండలంలోని కడవెండి గ్రామంలో గత మూడునాలుగు నెలలుగా మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు నడిపిస్తున్న తరుణంలో కడవెండి గ్రామంలో మూడవ విడతలో శిక్షణ పూర్తయిన సభ్యులకు ఉచితంగా కుట్టు మిషన్లను ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశ్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగువేయడంలో ఎర్రబెల్లి దయన్న పాత్ర ప్రత్యేక పాత్ర వహిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి బెత్లినారెడ్డి, దేవునిగుట్ట సర్పంచ్ బానోతు బాలునాయక్, కడవెండి ఎంపీటీసీ దుబ్బాక కవిత, రత్నాకర్‌రెడ్డి, ఉసర్పంచ్ కాశబోయిన నాగేష్, పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, రైతు కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, ఏపీఎం వెంకటరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నల్ల ఉమా, సీసీ రాంచంద్రు, ట్రైనర్ మాధవి, సీఏలు బిక్షపతి, మల్లయ్య, సరళ, అనిత పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ప్రశాంతంగ జరుపుకోవాలి

**-ఏసీపీ శ్రీనివాసరావు**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరవు అన్నారు. సోమవారం మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద దాత కౌడ లక్ష్మినారాయణ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందించిన స్టేషనరీని ఏసీపీ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగరాజు చేతుల మీదుగా అందచేశారు. అందులో భాగంగా చేతిరాత మంచిగా రాసిన ఆరుగురు విద్యార్థులకు నిఘంటువులు అందచేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. గణపతుల నిమజ్జనం కొరకు స్థానిక పుట్టలమ్మ చెరువులో విగ్రహాలను వేసే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. డీజేలకు అనుమతులు లేవని ఒకవేళ డీజేలను ఉపయోగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో ఈత వచ్చివారు మాత్రమే చెరువులోకి దిగాలని సూచించారు. నిమజ్జన స్థలం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గత ఈతగాళ్లతోపాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తహసీన్, ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాస్‌రాజు, టి.మధుబాబు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం కమ్యునిటీ హాల్‌కు భూమిపూజ

*కొడకండ్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

మండలంలోని రంగాపురం గ్రామంలో మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు యాదవసంఘం కమ్యునిటి భవనంకు రూ.5లక్షలు మంజూరు చేశారు. ఈసందర్భంగా సోమవారం యాదవ సంఘం కమ్యునిటి హాల్ నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి బాను కిరణ్, స్థానిక సర్పంచ్ వల్లూరి సైదులు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నసీర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నూరు శాతం ఎన్నికల హామీలను పూర్తి చేశాం

**ఉత్తమ మున్సిపాలిటీగా భూపాలపల్లిని మార్చుతాం**

**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**

*భూపాలపల్లి, సెప్టెంబర్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పూర్తి చేయటం జరిగిందని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు. భూపాలపల్లి మున్సిపాలిటిని తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రూ. 34 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంకు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అద్యక్షత వహించగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. గతంలో భూపాలపల్లి పట్టణం ఎలా ఉందో ఈనాడు ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలు గుర్తించాలని, ఎన్నికల వేళా ఎందరు వచ్చినా పట్టణ ప్రజలు ఆలోచించుకోవాలని, ప్రజల సహాయంతో రానున్న రోజులలో భూపాలపల్లి పట్టణం రూపురేఖలు మార్చుతామని వెల్లడించారు. భూపాలపల్లి మున్సిపాలిటి ఏర్పాటు అనంతరం దినదినం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్ సహకారంతో అనేక నిధులు మున్సిపాలిటికి వచ్చినందున అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. నీటి సమస్య అధికంగా ఉండగా నేడు అట్టి సమస్యను అధిగమించటం జరిగిందని, భూపాలపల్లి పట్టణంలో కార్పోరేట్ స్థాయి వైద్యం అందించటం జరుగుతుందని, పట్టణంలో ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా కుల, మతాలకు తేడా లేకుండా అమలు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. భూపాలపల్లికి ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందని అంటే ఎవ్వరూ నమ్మలేదని, కేసిఆర్ సహకారంతో నిధులను విడుదల చేయించగా త్వరలో విస్తరణ పనులు జరుగుతాయన్నారు. భూపాలపల్లి ప్రాంత అభివృద్ధిలో సింగరేణి కార్మికుల సహకారం కూడా ఉందని అన్నారు. కొంత మంది సింగరేణిలో డిస్మిస్ కాగా ప్రభుత్వాన్ని ఒప్పించి తిరిగి ఉద్యోగాలను కల్పించటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి పట్టణంను రానున్న రోజులలో సుందరంగా తీర్చిదిద్దుటకు మరో మారు అవకాశం కల్పించాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారికి పోస్టులను కేటాయించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్25, ప్రభాతవార్త*



కేజీబీవీలో అర్హత కలిగిన వారికి పోస్టులను కేటాయించాలని ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం డీఈఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేజీబీవీల్లో ఎంఎల్ఎ అనుచరులకు ఇష్టారాజ్యంగా పోస్టులను ఇవ్వటం జరిగిందని, అర్హత కలిగిన వారికి కాదని అట్టి పోస్టులను కేటాయించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేజీబీవీల్లో అర్హత సాధించిన వారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వారికి కాదని ఎంఎల్ఎ చెప్పిన వారికి కేటాయించటం సరికాదన్నారు. కో ఆర్డినేటర్‌ను తొలగించాలని, అర్హత కలిగిన వారికి అట్టి పోస్టుల్లో నియమించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజబాబు, తరుణ్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేటికే 6వ గని సమస్యలు పరిష్కరించాలి


*కోల్‌బెల్ట్, సెప్టెంబర్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ అద్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో రమేష్ మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని ఏఐటియుసి డిమాండ్ చేయగా ఎన్నికల విషయంలో యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో నుండి కార్మికులకు 35 శాతం వాటాను పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ, ఫిట్, మైన్స్, సేఫ్టీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన అథ్లెటిక్స్ పోటీలు

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రెండవ రోజు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి ఉద్యోగులకు అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రోబాల్, క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ పోటీల కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి గుండు రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరెడ్డి, కెప్టెన్ బానోత్ రమేష్ పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలి

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్25, ప్రభాతవార్త*

వచ్చే ఆర్థిక సంవత్సరంలో భూపాలపల్లి ఏరియాలో నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని జీఎం సీపీపీ కార్పోరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ జక్కం రమేష్ అన్నారు. స్థానిక జీఎం కార్యాలయంలో సోమవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అద్యక్షతన జరిగిన టార్గెట్ కమిటీ సమావేశంలో కన్వీనర్ జక్కం రమేష్, సభ్యులు డివిఎస్ సూర్యనారాయణ, రవి ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2024=25 ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుటకు అవసరమైన యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, స్పేర్ పార్ట్స్‌ల గురించి చర్చించారు. అదే విధంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై చర్చించటం జరిగింది. ఈ సమీక్షలో అధికారులు దిలిప్, శంకర్‌రెడ్డి, రవి, బండి వెంకటయ్య, కవీంద్ర, జోతి, ఎన్‌వికే రావు, వెంకట్రామిరెడ్డి, జే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## దూత్‌పల్లి బీజేపీ యువత బిఆర్‌ఎస్‌లో చేరిక

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త*

చిట్యాల మండలం దూత్‌పల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో సోమవారం చేరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్ ఆద్వర్యంలో ఒడితల 5వ వార్డు మెంబర్ కాంపల్లి మదుకర్, లక్ష్మిపురం తండా గ్రామ యూత్ అద్యక్షుడు బానోతు రాకేష్, గౌని శివ, ముక్కెర మురళి, కంకటి అరుణ్, చెప్పాల అఖిల్, బండి ప్రవీన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆహ్వానించారు.

## గణపతి మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు

*గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో మారుతీనగర్, పాత గ్రామ పంచాయతీ ఆవరణలో భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా జరుపుకుంటున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పబ్బ రవి-సమత, 'గరుడ టీం' నిర్వహిస్తున్న మహ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, బోయిని సాంభయ్య ముదిరాజ్, గాజర్ల చింటూ గౌడ్, వీసం భరత్ రెడ్డి, సలువది సురేష్, వడ్ల యాదగిరి, మార్క సాయి, నగేష్, రాజా, వాజిత్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే దాకా..సమ్మెలోనే

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

తమ సమస్యలు పరిష్కరించే నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఆశావర్కర్‌ల మండల అధ్యక్షురాలు కే.విజయ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పెరుగుతున్న ధరలకను గుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ.18వేలకు పెంచి, ఫిక్స్‌డ్ వేతనాన్ని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హెల్త్ కార్డును ఇస్తూ, ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ రూ.5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. పనిభారం తగ్గించి జాబ్ ఛార్జీలను విడుదల చేయాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6నెలల పిఆర్‌సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16నెలల బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్‌లు స్వప్న, మమత, సుమలత, కవిత తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె నోటీస్

*టేకుమట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

పంచాయితీ రాజ్ శాఖ సాంకేతిక వ్యవస్థలో అనేక ఏళ్లుగా పని చేస్తున్న పంచాయితీల పరిధిలో పని చేస్తున్న ఈ-పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యలు పరిష్కరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం ఎంపిడిఓ అనితకు , ఎంపిఓ సురేష్‌కు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గునిగంటి మహేందర్, పంచాయితీ కార్యదర్శిలకు వేర్వేరుగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీరాజ్ సాంకేతిక విభాగంలో 13ఏళ్ల నుంచి 33 మంది జిల్లా ప్రాజెక్టు మెనేజర్‌లు 1619 మంది ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్నారు. సమస్యలపై వారం రోజుల్లో పరిష్కారం లభించ కపోతే సమ్మెకు వెళ్తామని విన్నవించారు. సుమన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

*గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఎస్ఐ మచ్చ సాంభమూర్తి అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14,17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను సోమవారం ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్‌తో కలిసి ఎస్‌జిఎఫ్ జెండాను ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జోనల్ కన్వీనర్ చిర్ర రఘు గౌడ్, జోనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సరిత, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, ఇంచార్జ్ హెచ్ఎం కుమారస్వామి, తదితరులన్నారు.

# అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయించడం సరికాదు

మరిపెడ, సెప్టెంబర్25, ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్లతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకోవడం సరికాదని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు బెసత్త సంపూర్ణ అన్నారు. అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై అంగన్వాడీ టీచర్లు కోలాటాలు, నృత్యాలు, మానవహారాలు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేము కడుపుమండి ఆకలి కేకలతో ఆందోళనలు,



పోరాటాలు చేస్తుండగా మా బాధలను అర్థంచేసుకోలేని ప్రభుత్వాలు కారాలు మిరాలు దువ్వుతున్నారని వారికి ఇది తగదని హితవు పలికారు. అంగన్వాడీలపై పని ఒత్తిడి పెంచుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు అంగన్వాడీలను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, ఫతేపూర్ అర్జయ్యలు అంగన్వాడీలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాములమ్మ, స్వరూప, మంగమ్మ, నీలమ్మ, లక్ష్మి, జ్యోతి, కవిత, ఉమ, రమ, స్వర్ణ, కళమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జివో సంస్థ సభ్యులకు అవగాహన సదస్సు

మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పెరుమాండ్ల చరణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌జివో సంస్థ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు జ్యోతి మాట్లాడుతూ.. నేటి సమాజంలో అందరు సమానంగా బ్రతకాలంటే సమాజంపై అవగాహనతో పాటు నేటి రోజులలో చిన్న నుండి పెద్ద వరకు అమ్మాయిల మీద జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కొంటు ముందుకు వెళ్లాలన్నారు. పాతకాలం లాగా ఇప్పుడు కూడా అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని అలా చేయడం వలన వారి జీవితం నాశనం చేయడంతో పాటు ఆరోగ్య పరంగా సమస్యలు ఎదుర్కొని చివరకు ప్రాణాలను సైతం కోల్పోతున్నారని అన్నారు. ఇంతటి నాగరికత వచ్చాక ఇలాంటివి జరుగకుండా తల్లిదండ్రులు,



సమాజ పెద్దలు బాల్య వివాహాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాలలో, పాఠశాలల్లో అమ్మాయిలకు ఎవరితో అయినా మానసికంగా వేదింపులు ఉంటే మాకు గాని, పోలీస్ వారికి గాని ధైర్యంగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ జీలుగుల భాస్కర్, పట్ల చందు, పవన్, భవాని, అంజలి పాల్గొన్నారు.

# మండలసభలో కంబాలపల్లి ఎంపిటిసి రాజీనామా

-గౌరవం దక్కట్లేదని సరస్వతి భావోద్వేగం
-శిలాఫలకంపై పేరు పెట్టకపోవడంతో
-సర్పంచ్ సంద వీరన్న తీరుపై అసహనం

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి భూక్య మౌనిక అధ్యక్షతన సోమవారం జిల్లాలోని మండలపరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం ప్రారంభం కాగానే మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిపి బైరెడ్డి సరస్వతి తనకు గౌరవం దక్కట్లేదని కనీసం శిలీఫలకాలపై కూడా తన పేరు పెట్టకపోవడంతో భావోద్వేగానికి గురైన ఆమె రాజీనామ పత్రాన్ని సమావేశంలోనే అందజేశారు. గ్రామంలో సర్పంచ్ సంద వీరన్న తనను ఏమాత్రం లెక్కచేయట్లేదని ఈ సందర్భంగా ఆమె ఆరోపించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలను తనకు అనుకూలంగా ఉన్న వారికే అందజేస్తున్నారాన్నరు. నేనుసైతం బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నప్పటికీ నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మండలసర్వసభ్య సమావేశం



ఒక్కసారిగా వెడెక్కింది. అనంతరం భూక్య మౌనిక మాట్లాడుతూ.. మండలంలోని సర్పంచ్, ఎంపిటిసిలకు సరైన గౌరవాన్ని అందజేసేందుకు తనవంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి అన్నారు. సోమవారం మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంఈవో కార్యాలయ ఆవరణలో ఎంఈవో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఐటియు సుదీర్ఘ పోరాట ఫలితంగానే జివో ఎంఎస్ నెంబర్ 8ని విడుదల చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2022మార్చి15న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ. 2వేలు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారని కాని అవి నేటి వరకు కూడా అందలేదని వారు విమర్శించారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి వంటలు చేస్తు వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో



ఈ నెల 28నుండి సమ్మెకు వెళ్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాకమ్మ, రాణి, సరిత, ఉమారాణి,మైబ, మమత, పద్మ, అరుణ, లలిత, సుగుణమ్మ, రాజమ్మ, కమలమ్మ, షాహిన్, ఇందిరా, మమత, శ్రీలత, కోమల, కలమ్మ, పద్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది బిజెపి ప్రభుత్వమే

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బిజెపి గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సెన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సెన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం ఉండడానికి ఇల్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పిస్తానని చెప్పిన సిఎం కేసీఆర్ మాట తప్పాడన్నారు. ప్రజలు సిఎం కేసీఆర్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలను మోసగిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి, సిఎం



కేసీఆర్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనగా దీన్‌దయాల్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్, ¯ ప్రభాతవార్త

మహబూబాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో సోమవారం జనసాంగ్ పూర్వ అధ్యక్షుడు పండిత్ దీన్‌దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. . పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను అనుభవించి భారతదేశంలో ఏకాత్మత మానవత సిద్దాంతాన్ని ప్రవేశపెట్టి మనుషులందరు సమానమన్నారు. చివరకు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని వారి సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోసంగి



మురళి, పద్మావతి, అసెంబ్లీ కన్వీనర్ ఎర్రంరెడ్డి సిద్ధార్ధరెడ్డి, మోదిన్‌నాయక్, రాధాపటేల్, పల్లె సందీప్, శివకృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

మరిపెడ, సెప్టెంబర్25, ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిద్దివినాయక నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం చేయడం వలన ప్రజల్లో ఆద్యాత్మికత పెరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమాలు హైందవ సంస్కృతిలో ఒక భాగమే అన్నారు. వినాయకున్ని పూజిస్తే ప్రకృతిని గౌరవించినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు జరపాలి



కురవి, సెప్టెంబర్25, ప్రభాతవార్త

గత 15రోజులుగా అంగన్వాడీలు తమ సమస్యల సాధనకై సమ్మె చేస్తున్నారని వెంటనే వారిని చర్చలకు పిలిపించి సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు ఉద్యోగభద్రతతో పాటు కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు పనిబారం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, అంగన్వాడీలు సరోజ, తార, జ్యోతి, భద్రమ్మ, కవిత, సంధ్యకుమారి, నిర్మల, రూప, సుగుణ, లక్ష్మి, భారతి, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భరత్‌నాయక్‌కు కరాటేలో గోల్డ్‌మెడల్

కురవి, సెప్టెంబర్25, ప్రభాతవార్త



మండలంలోని రాజోలు గ్రామ శివారు బాలుతండాకు చెందిన భూక్య బాలునాయక్-స్వర్ణలతల పుత్రుడు భూక్య భరత్‌నాయక్ కరాటేలో గోల్డ్‌మెడల్‌ను సాదించాడు. హైద్రాబాద్‌లో జరిగిన 21వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ చాంపియన్‌షిప్-2023 జాతీయస్థాయి పోటీలలో మెడల్ సాదించాడు. భరత్‌నాయక్‌ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మహర్షి విద్యాలయ చైర్మన్ సుధాఅర్జున్‌రెడ్డి, ప్రిన్సిపల్ పవన్‌కళ్యాణ్, కోచ్ అమీర్‌పాషా, ధరావత్ సురేష్‌నాయక్, భూక్య సురేందర్, యాదగిరిరావు, వేణుగోపాల్, భషిరుద్దిన్, వీరన్న, నవీన్‌రెడ్డి, రాంబాబు, సౌమ్య, భార్గవి తదితరులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో మెడల్స్ సాదించాలని వారు ఆకాంక్షించారు.

# అన్నదానం మహాదానం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త



అన్నదానం మహాదానం అని మానుకోట బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లూనావత్ అశోక్‌నాయక్ అన్నారు. సోమవారం గడ్డిగూడెం తండాలో అన్నదాన క్యాక్రమాన్ని ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీపాల్‌రెడ్డి, పెదగాని గుట్టయ్య, తండా పార్టీ అధ్యక్షుడు బాదావత్ హరిదాస్, కార్యదర్శి ధరావత్ కస్నా, శ్రీపాల్, అనిల్, నవీన్, దస్రు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఖర్జూల మొక్కల పెంపకం

నెల్లికుదురు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరిన్‌డెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మునిగలవీడు గ్రామ గౌడసంఘం గట్టు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఖార్జూర మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై బాస్కర్‌రావు తెలిపారు.ఈ మేరకు సోమవారం గ్రామశాఖ అధ్యక్షులు దుబ్బాటి మల్లయ్య,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు,సంఘం మండల గౌరవ అధ్యక్షులు నందారపు రామచంద్రయ్య,గ్రామసర్పంచ్ నల్లాని నవీన్‌రావుతో కలిసి ఖర్జూర మొక్కలను నాటే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం జిల్లా అధ్యక్షులు గొని వెంకన్న,మండల కార్యదర్శి శీలం సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు నందారపు రామచంద్రయ్య,అర్‌ఎస్‌ఎస్ గ్రామ కోర్డినేటర్ శ్రీశైలం,పెరుమాండ్ల చంద్రమౌళి,పిఏసిఎస్ డైరెక్టర్ బుగ్గ దేవేందర్,నాగబెల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసహాయం

నెల్లికుదురు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన వర్రె రాంమూర్తి ఇటీవల ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందటంతో మృతుని కుమారుడు,కుమార్తె చదువులకోసం మృతునితో చిన్ననాడు మండలంలోని మునిగలవీడు పాఠశాలలో చదువుకున్న స్నేహితులు రూ.50వేలు అందించి,స్నేహాన్ని మంచిది మరేది లేదని చాటిచెప్పారు. స్నేహితులు చేసిన ఈ ఉపకారానికి గ్రామప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు చదల యాకాంతం, ఉమాకర్, బాస్కర్, రాజు, రతిరాం, కిరణ్, సతీష్, జంపయ్య, వీరన్న, అక్బర్, గంగరాజు,యాకాంబ్రం,మధు,సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మండపాల్లో అన్నధానం కార్యక్రమాలు

నర్సింహులపేట,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించు చుకుని మండలంలోని పలు గ్రామాల్లోని వినాయకుని మండపాల వద్ద ప్రత్యేక పూజలతోపాటు అన్నధాన కార్యక్రమాలను నిర్వహించారు. కాగ మండలంలోని పెద్దనాగారం గ్రామంలో టైగర్‌యూవసేన ఆధ్వర్యంలో అన్నధాన దాతలు సోమిరెడ్డి, జక్కుల ఉపేందర్‌తోపాటు మరో ఎనిమిదిమంది దాతల సహకారంతో అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విదంగా గ్రామంలోని పాఠశాల కాంప్లెక్సు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నధాన కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రఫీ ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.లిటిల్‌స్టార్‌యూత్ భక్త బృందం ఆధ్వర్యంలో,ఎస్సీ కాలనీలో జగ్జివన్‌రావు యూత్ ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయా వినాయక మండపాల నిర్వహాకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకై తరలిరండి

నర్సింహులపేట,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఈ నెల 30న ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకై హైద్రబాద్‌లో నిర్వహిస్తున్న సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని సంఘం మండల అధ్యక్షులు చౌడారపు శ్రీనివాస్ తెలిపారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....సిఎం కేసిఆర్ ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన హమీలను నిలబెట్టుకోవాలన్నారు.పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కు సాయికుమార్ ఎంపిక

ఇనుగుర్తి,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పాఠశాల పూర్వ విద్యార్థి కొంతం సాయికుమార్ ఆగష్టు 19న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో వాలిబాల్ ఆకాడమీలో ఎంపికైనట్లు పిఈటి కె రాజేందర్,కోచ్ బిక్షం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినం దిస్తున్నారు.

## ఆకేరువాగులో పడి మత్స్య కార్మికుడి మృతి

తొర్రూరు రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త

మండలంలోని గుర్తూరు గ్రామ శివారు ఆకేరువాగులో ఓ మత్స్య కార్మికుడు ప్రమాధవశాత్తు పడి సోమవారం మృతిచెందాడు. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పిల్లి చిన్నకుమార్(37) రోజు వారిగా గ్రామ శివారు ప్రాంతమైన ఆకేరువాగులో చేపలు పడుతుండగా ప్రమాధవశాత్తు నీటిలో జారిపడడంతో వలలో చిక్కుకొని నీటిలో మునిగి మృతిచెందాడు. తండ్రి బిక్షపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నవయస్సులోనే ప్రమాదవశాత్తు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## గంట్లకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

పెద్దవంగర, సెప్టెంబర్25, ప్రభాతవార్త

మండలంలోని గంట్లకుంట గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎండి. ముక్తార్ పాషా అధ్యక్షతన ఎన్నుకున్న కమిటీలో నూతన అధ్యక్షునిగా ముత్తినేని సోమన్న, ఉపాధ్యక్షులుగా చింత వెంకన్న, కన్నె సతీష్, ప్రధాన కార్యదర్శిగా బండి లచ్చయ్య, కోశాధికారిగా మునగాల సోమనర్సయ్య, బిసి సెల్ అధ్యక్షునిగా ఎరుకల యాకయ్యగౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షునిగా జాటోతు ఠాగుర్, ఎస్సి సెల్ అధ్యక్షునిగా మచ్చ వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షునిగా గులాం జిలాని, కిసాన్‌సెల్ అధ్యక్షునిగా సాయిని కుమార్, కార్యవర్గ సభ్యులుగా చింతల వెంకన్న, సాయిని రాజేశం, మచ్చ యాకయ్య, మరాఠి రాములు, ముక్కాల కుమార్, చింతకింది మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతోపాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

మహబూబాబాద్(నెహ్రూసెంటర్), సెప్టెంబర్25, ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో డిఎస్పి తీర్థాల సత్యనారాయణతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. స్వామివారి ప్రసాదం ప్రతి ఒక్కరు స్వీకరించి నియోజకవర్గ ప్రజలందరిపై స్వామివారి దీవెనలు ఉండాలని ఆమె వెడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్, గద్దె రవి, పిట్టల గోపాల్, మార్నేని రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, సెప్టెంబర్25, ప్రభాతవార్త



మండలంలోని గంట్లకుంట గ్రామ శివారు రామోజీతండాలో బిఆర్ఎస్ నాయకులు జాటోతు బాలు తల్లి జాటోతు తారమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దాయకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు, గ్రామసర్పంచ్ భాస్కర్‌లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. అధైర్యపడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మాజీ ఎంపిటిసి పులిగిల్ల పూర్ణచందర్, వెంకటేష్, సమ్మయ్య, లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌పార్టీలో భారీ చేరికలు

కేసముద్రం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అర్పనపల్లి ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీ, యాదవ సంఘం, ముదిరాజ్ సొసైటీల నుండి, అన్నారం, మహమూద్‌పట్నం, భూక్యరామ్‌తండాల నుండి సుమారు 200 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఇంకా చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ సహాసినిదర్గేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణరావులతో పాటు ఆ పార్టీ నాయకులు నజీర్‌అహ్మద్, శ్రీనివాస్, యాబకుబ్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, నట్ల వెంకన్న, భద్రాద్రి, హరీష్, వీరు, సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాకలోఅన్నదానం

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) సెప్టెంబరు25ప్రభాతవార్త:

మున్సిపాల్టీ పరిధిలోని 20వవార్డులోని పత్తిపాక బిఆర్ఎస్ టౌన్‌యూత్ జనరల్‌సెక్రెటరీ రామరాజు యాకన్న అధ్వర్యంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ యువత చెడుమార్గంలో కాకుండా మంచిమార్గంలో నడవాలని కోరారు,ఈ అన్న దాన కార్యక్రమంలో తాళ్లపల్లిఅజయ్, అలవాలజోగయ్య,అలవాల రాంబాబు,ఇల్లుటూరు వేణు,,గిద్దలమదు,సోమరుపులన్,అశోక్ గణేస్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.పత్తిపాక ప్రాంత ప్రజలు బారిగా హజరైయ్యారు.

# భూ భాధితుల ఆందోళన..



**పురుగులమందు తాగేందుకు యత్నం**

**గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతంలో సోమవారం నిర్వహించిన ఏకలవ్య గురుకుల పాఠశాల భవన సముదాయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా భూ భాధితులు ఆందోళనకు దిగారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు ఆరోజు ఉదయమే కొంతమందిని అదుపులోకి తీసుకున్నప్పటికీ ఆ తర్వాత భాధితులు కొందరు శంకుస్థాపన కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. అయితే శంకుస్థాపన తంతు జరిగి సభ ముగిసిన తర్వాత మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే తదితరులు వేదిక దిగి వెళుతున్న సమయంలో అక్కడ ఒక్కసారిగా ప్రత్యక్షమైన భూ భాధితులు పెద్దగా అరుస్తూ ఆందోళనకు దిగారు. తమకు అన్యాయం చేసారంటూ దుమ్మెత్తిపోసారు. వారిస్తున్న పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. కొందరిని పోలీసులు అక్కడి నుండి బలవంతంగా పక్కకు తీసుకువెళ్లే ప్రయత్నం చేసారు. గత అనేక సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న భూమిని ఏకలవ్య పాఠశాలకు భవన నిర్మాణం పేరుతో స్వాధీనం చేసుకున్నారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని తమ ప్రయత్నం తాము చేస్తున్న తరుణంలోనే సోమవారం శంకుస్థాపన కూడా చేసారని ఆరోపించారు. అనుభవదారులందరూ కోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో కూడా వచ్చిందని అన్నారు. భవనాలు నిర్మించడానికి ప్రవేటు స్థలాలు కొనివ్వాలి తప్ప తమ భూములు స్వాధీనం చేసుకొని తమకు అన్యాయం చేస్తారా అంటూ ఆందోళనకారులు ఆ ప్రాంతమంతా కలియదిరిగారు. ఈలోగా సభ జరిగిన స్థలానికి సమీపంలో ఉన్న గృహంలో ఓ భాధిత మహిళ పురుగులమందు తాగే ప్రయత్నం చేయగా అక్కడున్న పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. ఆమె పురుగులమందు తాగిందంటూ గొడవకు దిగిన మిగతా భూ భాధితులు ఆమెను మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని ఊట్ల గ్రామంలో అనారోగ్య కారణాల నేపథ్యంలో సోమవారం మృతి చెందిన చుంచ లింగయ్య, సముద్రాల సౌందర్యల కుటుంబ సభ్యులను జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం పరామర్శించారు. అనారోగ్యంతో భాధపడుతున్న సౌందర్య కొన్ని రోజులుగా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సోమవారం ఊట్లకు తరలించారు. మృతదేహాన్ని సందర్శించిన కాసిం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ శ్రీరాములు, నవీన్, హరి పాల్గొన్నారు.

## గూడూరులో ముక్తార్‌పాషా వర్ధంతి



**గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

కార్మిక ప్రతిఘటన ఉద్యమ పోరాట యోధుడు ఎస్‌కె ముక్తార్‌పాషా మూడో వర్ధంతిని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గూడూరులో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఇఫ్టూ రాష్ట్ర కోషాధికారి జె సీతారామయ్య మాట్లాడుతూ ఖమ్మం, వరంగ్ ఉమ్మడి జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల్లో పోరాట పంథాను సజీవంగా నిర్మించడంలో ధీటైన విప్లవ కమ్యూనిస్టు నాయకుడిగా ముక్తార్‌పాషా నిలదొక్కుకున్నాడున్నారు. పోడు రైతులు, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను బలపరిచారన్నారు. త్యాగాల బాటలో నేలకొరిగిన ముక్తార్‌పాషా ప్రజల గుండెల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటాడన్నారు. ఈ సందర్భంగా ముక్తార్‌పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ సబ్‌డివిజన్, ఇఫ్టూ నాయకులు బొమ్మగాని వెంన్న, కాడెబోయిన నర్సయ్య, కొటెం అచ్చున్న, బూర్క వెంకటయ్య, లింగన్న, రణధీర్, శ్రీశైలం, జీవన్, బుచ్చిరాములు, పసునూరి రాజమల్లు పాల్గొన్నారు.

## ఆంగన్వాడీలకు తుడుందెబ్బ మద్దతు



**కొత్తగూడ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

అంగన్వాడీలు గత 15 రోజులు న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తూ ఉన్న అంగన్వాడీ టీచర్ల కు మద్దుతుగా ఆదివాసీ హక్కుల పోరాట సమితీ తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి,టీఎస్ ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, జిల్లా కార్యదర్శి గట్టి సమ్మయ్య,మండల నాయకులు గొగ్గల సత్యం లు సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు నెలసరి వేతనం 26 వేలు ఇస్తూ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంతో వీరికి మద్దతుగా అనేక కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వరూప, సమ్మక్క, స్వరూప, లత, వనిత, ముత్తమ్మ, సారమ్మ, భారతి, శాంతమ్మ, అరుణ, లక్ష్మి, జయలక్ష్మి, స్వప్న, వీరకుమారి, వీరభద్రమ్మ, యాకమ్మ, పద్మ తదతరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త**

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని రాష్ట్ర బిజెపి నాయకులు పి.రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ద్వారా వారు జీవితాంతం గురుపెట్టుకుంటారని తద్వార సేవాబావం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, రేణుకదేవి, రాజు, శ్రీరామ్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, పరమేశ్వర్, వెంకన్న, అనిల్, బాలాజీరెడ్డి, వల్లబ్‌రెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంగాలపల్లి అభివృద్దికి సహకరించాలి

**గంగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



మండలంలోని జంగాలపల్లి అబివృద్దికి సహకరించాలని జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం కలిసి విజ్ఞప్తి చేసారు. ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా నాగజ్యోతి పేరును సిఎం కెసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా సోమవారం జంగాలపల్లి నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో బడే నాగజ్యోతిని కలిసిన వారిలో ఆ పార్టీనాయకులు ఇస్లావత్ బాలాజీ, బోడ శంకర్, అజ్మీరా రాము, ఇస్లావత్ భిక్షపతి, రాజు, వెంకన్న, దేవేందర్, బాలు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ టీచర్ల ధర్నా



**కేసముద్రం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల కోర్కెలను ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని, సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై వేధింపులు మానుకోవాలని అన్నారు. సమ్మెలో భాగంగా ఈనెల 26న చేపడుతున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అంగన్వాడీలు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, మంగమ్మ, లలిత, యశోద, భారతి, భాగ్య, సుధ తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు బోనస్ ఇప్పించాలి

**గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

తునికాకు బోనస్ డబ్బుల పంపిణిలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపి కూలీలకు బోనస్ డబ్బులు ఇప్పించాలని సిపిఐఎంఎల్ ఎన్డీ సబ్ డివిజనల్ కమిటి నాయకులు అచ్చన్న, రణధీర్, లింగన్నలు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం గూడూరు ఎఫ్‌డిఓకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 నుండి 2022 వరకు విడుదలైన తునికాకు బోనస్ డబ్బుల పంపిణిలో కొంతమంది అటవీ అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని దాని కారణంగా చాలా మంది కూలీలకు డబ్బులు ఇప్పటి వరకు అందలేదని అన్నారు. తునికాకు సేకరించని కూలీలకు బోనస్ డబ్బులు వారి ఖాతాలలో జమయ్యాయని, వాస్తవంగా తునికాకు సేకరించిన కూలీలకు మాత్రం డబ్బులు పడలేదని ఆరోపించారు. దీనిపై అధికారులు వెంటనే విచారణ జరిపి భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, బోనస్ మంజూరైన ప్రతి కూలీకి డబ్బు చెల్లించాలని డిమాండ్ చేసారు. లేని తీరుకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, వెంకటయ్య, దేవేందర్, జీవన్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బారి నుండి కాపాడాలని ఆందోళన

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త**

కోతులబారి నుండి తమ పంటలను కాపాడాలని మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం గ్రామంలో ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి కోతుల వల్ల పంటలు నాశనం అవుతున్నాయని రాష్ట్రప్రభుత్వం ఫారెస్ట్ వారికి ఆదేశాలిచ్చి వాటిని పట్టించి దట్టమైన అడవిలో వదిలేయాలని వారు కోరారు. కోతుల మూలంగా కూరగాయల చెట్లుకూడా లేకుండా పోతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచ వెంకన్న, జోగు రవీందర్, కుమారస్వామి, తండ సంపత్, రాములు, వీరన్న, సుధాకర్, సర్వర్, దేవయ్య, శ్రీనివాస్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులను ఆదుకునే బాధ్యత నాదే




## మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికులను ఆదుకునే బాధ్యత నాదేనని రాష్ట్ర పంచాయతీరాజ్‌వాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రతీ జిల్లాకేంద్రంలో ఒక కార్మిక భవనం ఏర్పాటు చేస్తున్నామని పేదలకోసం బాగా ఆలోచించే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్నన్ని పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని, భవన నిర్మాణ కూలీలకు మంచి డిమాండ్ ఉన్నదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. ప్రతీ కార్మికుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలని, కార్మికులు తమ పిల్లలను బాగా చదివించాలని అన్నారు. కేంద్ర, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సమస్యలు వస్తున్నాయని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మవద్దన్నారు. అర్హులైన అందరికి పథకాలు అందేవిధంగా చూస్తానని కేసీఆర్ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# గిరిజన విద్యకు కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట

## రూ.250 కోట్లతో 50 గురుకుల భవన సముదాయాలు

## రూ.140 కోట్లతో యూనివర్సిటీ భవనాలు

## రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ఈ తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన విద్యకు పెద్దపీట వేసిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గూడూరులో రూ.43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల భవనసముదాయానికి ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి మంత్రి సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతంలో 91 గిరిజన గురుకులాలు ఉండగా కేవలం తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన గురుకులాల సంఖ్యను 188కి పెంచిందన్నారు. ఇందులో 23 ఏకలవ్య గురుకుల పాఠశాలలున్నాయన్నారు. గిరిజన విద్యను అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా గిరిజన గురుకులాలను నిర్వహిస్తున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదన్నారు. అన్ని వసతులతో గురుకుల భవనాల నిర్మాణాలు చేపట్టాలన్న లక్ష్యంతో ఈ సంవత్సరం రాష్ట్రంలోని 50 గిరిజన గురుకులాలకు నూతన భవన సముదాయాల కొరకు రూ.250 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని 7 యూనివర్సిటిల్లో చదువుకుంటున్న ఎస్సీఎస్టీ విద్యార్థులు సౌకర్యం కొరకు రూ.140 కోట్ల వ్యయంతో ఈ యూనివర్సిటిల్లో నూతన భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గిరిజన బాలికల విద్య కొరకు ప్రత్యేకంగా సిఎం కెసిఆర్ చొరవతో ఏర్పాటు చేసుకున్న గురుకుల విద్యాలయానికి నూతన భవన సముదాయం కూడా మంజూరు చేయడం జరిగిందని, త్వరలో ఆ భవన సముదాయాన్ని కూడా మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించుకోబోతున్నామన్నారు. గిరిజన గురుకులాల నిర్వహణకు సంబంధించి మెస్, డైట్ చార్జీలను ప్రభుత్వం ఇటీవల 25



శాతం పెంచిందని, త్వరలో జిఓ కూడా జారీ చేయబోతున్నామని మంత్రి తెలిపారు. సిఎం మనుమడు ఏ ఆహారం తీసుకుంటున్నాడో గురుకులాలు, వసతిగృహాల్లో కూడా ఎస్సీఎస్టీ వెనకబడిన తరగతుల విద్యార్థులు కూడా అదే రకమైన భోజనం చేయాలని పదేపదే చెపుతున్న మాటలను ఆచరణ రూపంలో చూపుతున్న ప్రభుత్వం తమదన్నారు. గిరిజన విద్య కోసం ప్రభుత్వం చేస్తున్న కృషితో అందుబాటులోకి వస్తున్న వనరులను గిరిజన బిడ్డలు సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి కోరారు. గూడూరులో ఏకలవ్య గురుకుల పాఠశాల భవన సముదాయానికి స్థల సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తన హయాంలోనే 5 చోట్ల ఏకలవ్య గురుకులాలు మంజూరు కావడం వాటికి భవనసముదాయలయు నిధులు విడుదల కావడం తన అధృష్టమన్నారు. ప్రవైటు విద్యకు ధీటుగా గిరిజనలుకు ప్రభుత్వ విద్యను అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బిందు, ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సుచిత్ర, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్ రమేష్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, గిరిజనసంక్షేమశాఖ అడిషనల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

## నూతన ఓటర్ల నమోదు అంశంపై పట్టిష్ట కార్యచరణ అమలు

## ఎన్నికల అధికారులతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సత్వరమే సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్పరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ట్రాన్స్‌జెండర్, సెక్స్ వర్కర్లను ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఆగష్టు 31నాటికి మంజూరు చేసిన ఓటరు కార్డులు త్వరితగతిన ముద్రించి పంపిణీ చేయాలన్నారు. విద్యాసంస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ పోటీల నిర్వహణ చేయాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ, ఓటరు గుర్తింపు కార్డు ముద్రణ వంటి పలు అంశాలపై ఎన్నికల అధికారులతో రివ్యూను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ నిర్వహించారు. జిల్లాలో గత 5సంవత్సరాలుగా ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల మినిట్స్ కాపీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి, స్వీప్ నోడల్ అధికారి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపరితల గనుల్లో ఉత్పత్తి శాతంను పెంచాలి

**కోల్‌బెల్ట్, సెప్టెంబర్25, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గనుల్లో ఉత్పత్తి శాతంను పెంచాలని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వికె శ్రీనివాస్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 02, 03 ఉపరితల గనులను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు. ఉపరితల గనుల వ్యూ పాయింట్ వద్ద నుండి గనులను పరిశీలన చేసిన అనంతరం ప్లాన్‌లను చూశారు. ఉపరితల గనుల్లో జరుగుతున్న పనివిధానం, యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి ఏరియాలోని గనుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని సమిష్టి కృషితో ఉత్పత్తిని పెంచుటకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వర్షాల మూలంగా చేరిన నీటిని త్వరిత గతిన బయటకు పంపించాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. డైరెక్టర్ వెంట జీఎం సీపీపీ రమేష్, ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్‌వి రావు, టి వెంకట్రామిరెడ్డి, మేనేజర్ భిక్షమయ్య, రాజగోపాల్, రామక్రిష్ణ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



